# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 06 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 93/ పేజీలు : 8 / వెల : రూ.5/-




పసిడి ప్రియులకు ఇదే మంచి ఛాన్స్..!

## కౌలు రైతులకూ 'అన్నదాత సుఖీభవ' పథకం

- మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది
- ప్రతి రైతు కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం
- కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది
- అర్హులైన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది
- మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి...
- ఈ పథకం రాష్ట్రంలోని రైతుల జీవితాల్లో వెలుగులు నింపనుంది
- అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది
- ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు



ఏపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటూ, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధమైంది. ప్రతి రైతు కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందుతుంది. కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అర్హులైన రైతుల జాబితాను వ్యవసాయ శాఖ సిద్ధం చేస్తోంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. ఈ పథకం రాష్ట్రంలోని రైతుల జీవితాల్లో వెలుగులు నింపనుంది.

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైంది. వీటిలో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం.. ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుంది. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వం అందించే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో 'పీఎం కిసాన్' పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించింది. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఈ పథకం అమలుకు సంబంధించి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా ..2వ పేజీలో

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన....
# అంతర్జాతీయ నిపుణుల బృందం

### నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు, ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్ఠతపై ఆరా

- కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది
- ఇవాళ్టి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని అందులో పేర్కొంది
- ప్రాజెక్టు పరిశీలనకు నిపుణులు వస్తున్నారని అందులో వివరించింది
- ఈ నెల 10 తర్వాత త్రిసభ్య కమిటీ భేటీ ఏర్పాటు చేయాలని ఏపీ ఈఎన్‌సీ కోరారు
- ఇకపై కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు



**పోలవరం:** పోలవరం ప్రాజెక్టును అంతర్జాతీయ నిపుణుల బృందం సందర్శించింది. ఇక్కడ జరుగుతున్న వివిధ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ బృందం తగు సూచనలు, సలహాలను జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు ఇవ్వనుంది. అం తర్జాతీయ నిపుణులు రిచర్డ్ డొన్నెల్లి, సీన్ హించ్ బెర్జర్, జియాన్ఫ్రాన్కో డి సికో, డేవిడ్ బి పాల్ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించారు. వీరితో పాటు పీపీఏ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం, కేంద్ర జలసంఘం అధికారులు, సరబ్జిత్ సింగ్ భక్షి, రాకేశ్, అశ్వనీకుమార్ వర్మ, గౌరవ్ తివారీ, హేమంత్ గౌతమ్, సీఎస్ఎంఆర్ఎస్ అధికారులు మనీష్ గుప్తా, లలిత్ కుమార్ సోలంకి పనులు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రాజెక్టు సీఈ కె.నరసింహమూర్తి, ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సతీష్‌బాబు పనుల పురోగతిని వారికి వివరించారు. నిపుణుల బృందం సభ్యులు డయాఫ్రం వాల్ పనులు, ఎగువ కాఫర్ డ్యామ్ పటిష్ఠతపై ఆరా తీశారు. కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. ఇవాళ్టి త్రిసభ్య కమిటీ సమావేశానికి హాజరు కాలేమని అందులో పేర్కొంది. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు నిపుణులు వస్తున్నారని అందులో వివరించింది. ఈ నెల 10 తర్వాత త్రిసభ్య కమిటీ భేటీ ఏర్పాటు చేయాలని ఏపీ ఈఎన్‌సీ కోరారు. ఇకపై కృష్ణా బోర్డు సమావేశాలు విజయవాడలోనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే బీసీలకు
# అన్యాయం

### బీసీలని మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కి దక్కింది

ఈ గొప్ప కార్యానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నా సందర్భంగా కృతజ్ఞతలు

బీసీలని మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కి దక్కిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ విమర్శించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బీసీలకు ఉన్న హక్కులని సైతం కాంగ్రెస్ తుంగలో తొక్కిందని పాకా సత్యనారాయణ ధ్వజమెత్తారు.



**విజయవాడ:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇటీవలే తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం కులగణన అని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ తెలిపారు. ఈ గొప్ప కార్యానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నా సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులానికి చెందిన సంఘాలు దశాబ్దాల కాలం నుంచి వేచి చూస్తున్న తరుణంలో ప్రధాని మోదీ ఇలాంటి మంచి నిర్ణయం తీసుకోవడం శుభతరుణమని అన్నారు. 60శాతం ఉన్న బీసీలకు ఉన్న హక్కులను పరిరక్షించేందుకు ఇతర సంక్షేమ పథకాల అమలు కోసం మోదీ మంచి నిర్ణయం తీసుకున్నారని పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. 1931నుంచి ఎలాంటి గణంకాలు తీసుకోకుండా బీసీలను ఊహ జనకంగా మాత్రమే ఉంచారని పాకా సత్యనారాయణ అన్నారు. ఇవాళ(సోమవారం) విజయవాడలోని బీజేపీ ..2వ పేజీలో



## ఉగ్రవాదంపై పోరులో
# భారత్‌తోనే రష్యా..

### ప్రధాని మోదీకి ఫోన్ చేసి సంపూర్ణ మద్దతు ప్రకటించిన పుతిన్

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతిస్తున్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ప్రధాని మోదీకి పుతిన్ ఫోన్ చేశారు. పహల్గామ్ దాడికి తీవ్రంగా ఖండిస్తున్నట్టు పుతిన్ తెలిపారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు.


ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ మద్దతిస్తున్నట్టు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ప్రధాని మోదీకి పుతిన్ ఫోన్ చేశారు. పహల్గామ్ దాడికి తీవ్రంగా ఖండిస్తున్నట్టు పుతిన్ తెలిపారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి మద్దతు ఇవ్వడానికి రష్యా తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం(మే 05) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ..2వ పేజీలో

## వరుస సమీక్షలతో సీఎం చంద్రబాబు
# బిజీ బిజీ..!!

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం నాడు వరుస సమీక్షలతో బిజీ బిజీగా ఉన్నారు. పర్యాటక శాఖ అధికారులతో సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

### వివిధ పనులపై అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ

- రాజధానిపై మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన
- చర్యలపై సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది
- మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేసేలా వడివడిగా చర్యలు తీసుకుంటున్నాం
- ఈక్రమంలోనే మంత్రి నారాయణకు కీలక బాధ్యతలు అప్పగించారు
- అమరావతి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని, త్వరగా పూర్తి చేయాలి
- అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసి తీరుతాం: మంత్రి నారాయణ




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (సోమవారం) పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర సచివాలయంలో వివిధ పనుల నిమిత్తం సీఎం చంద్రబాబు బిజీ బిజీగా ఉండనున్నారు. ఉదయం 11:30 గంటలకు పథకాల అమలు తీరు, ఆర్టీజీఎస్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష చేయనున్నారు. మధ్యాహ్నం 2:30గంటలకు పర్యాటక శాఖ అధికారులతో పలు అంశాలపై సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. ఈ మేరకు ఆయా శాఖల అధికారులతో అభివృద్ధి పనుల గురించి సీఎం చంద్రబాబు చర్చించనున్నారు. వివిధ పనులపై అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేయనున్నారు. అలాగే.. ఈరోజు (మే5)వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు సీఎం చంద్రబాబును ప్రధానమంత్రి ఏపీ పర్యటన కోసం ఏర్పడ్డ మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు కలవనున్నారు. ప్రధాని పర్యటన విజయవంతం చేసినందుకు మంత్రి వర్గ ఉప సంఘంతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ



కానున్నారు. రాజధానిపై మరింత వేగంగా ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే అమరావతికి సబంధించిన పనులపై వరుసగా సీఎం చంద్రబాబు సమీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తిచేసేలా వడివడిగా చర్యలు తీసుకుంటున్నారు. ఈక్రమంలోనే మంత్రి ..2వ పేజీలో

# కౌలు రైతులకూ 'అన్నదాత సుఖీభవ' పథకం

**(మొదటిపేజి తరువాయి)** లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది.



**అర్హులు కానివారు..** ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. ప్రస్తుత, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు వంటి రాజ్యాంగ బద్ధ పదవులను నిర్వహిస్తున్నవారు, నిర్వహించినవారు అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, శాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో, స్థానిక సంస్థలలో శాశ్వత ఉద్యోగంగా పని చేస్తున్నవారూ ఈ పథకం కింద సాయం పొందలేరు. అలాగే నెలకు రూ.10 వేలు లేదా అంతకన్నా ఎక్కువ పెన్షన్ తీసుకునే వారికి కూడా పథకం వర్తించదు. అయితే, మల్టీటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్-డి ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉంది. వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు, ఆర్కిటెక్టులు, అలాగే ఇతర నమోదిత వృత్తి నిపుణులకూ ఈ పథకం వర్తించదు.

## వరుస సమీక్షలతో సీఎం చంద్రబాబు

# బిజీ బిజీ..!!

**(మొదటిపేజి తరువాయి)** నారాయణకు కీలక బాధ్యతలు అప్పగించారు. అమరావతి పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని, త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసి తీరుతాం: మంత్రి నారాయణ**

అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తిచేసి తీరుతామని మంత్రి నారాయణ తెలిపారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి నారాయణ మాట్లాడారు. అమరావతిని ఎకానమీ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. అమరావతి నిర్మాణంలో ప్రజలు కట్టే ట్యాక్సుల డబ్బుల్లో ఒక్క రూపాయి కూడా ఉండదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అమరావతి పునఃనిర్మాణ ప్రారంభ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారని మంత్రి నారాయణ అన్నారు. అందరూ క్రమశిక్షణగా ఉన్నారని చెప్పారు. అంతమంది ప్రజలతో భారీ సభను తానేప్పుడూ చూడలేదని అన్నారు. ఈ సభను చూసి కొందరు వైసీపీ నేతలు తట్టుకోలేక తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలు అమరావతిపై లేనిపోని ఆరోపణలు, విషప్రచారాలు చేస్తున్నారని మంత్రి నారాయణ విమర్శలు చేశారు.

# మృత్యువు ఇలా.. మింగేసింది..

### స్కూటీపై వెళ్తుండగా హఠాత్తుగా ఏం జరిగిందంటే..

**రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. కొన్నిచోట్ల భారీ ఉష్ణోగ్రతలు.. ఎండ.. మరికొన్ని చోట్ల అకాల వర్షాలు.. భారీ ఈదురుగాలులు ఉరుములో మెరుపులతో కూడిన వర్షాలు.. చాలాచోట్ల చెట్లు కూలిపోయాయి హోర్డింగ్లు ఎగిరిపోయాయి. కానీ విశాఖలో.. గాలి వాన ఏమీ లేకుండానే.. ఓ చెట్టు భారీ శబ్దంతో కూలిపోయింది..**

రాష్ట్రంలో విచిత్రమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. కొన్నిచోట్ల భారీ ఉష్ణోగ్రతలు.. ఎండ.. మరికొన్ని చోట్ల అకాల వర్షాలు.. భారీ ఈదురుగాలులు ఉరుములో



మెరుపులతో కూడిన వర్షాలు.. చాలాచోట్ల చెట్లు కూలిపోయాయి హోర్డింగ్లు ఎగిరిపోయాయి. కానీ విశాఖలో.. గాలి వాన ఏమీ లేకుండానే.. ఓ చెట్టు భారీ శబ్దంతో కూలిపోయింది.. ఇంతలో అటుగా స్కూటీ పై వెళుతున్న ఓ మహిళ ప్రాణం తీసింది. మృత్యువు ఏ విధంగా ఎవరిని ఆవహిస్తుందో ఎవరూ ఊహించలేరు. అందరూ భారీ ప్రమాదం నుంచి రేపటిలో తప్పించుకొని ప్రాణాల నుంచి బయట పడే సందర్భాల్లో ఎన్నో ఉన్నాయి. మరికొన్ని ఊహించని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా అనేకం. విశాఖలో జరిగిన ఘటన కూడా అలాంటిదే. ఇంటి నుంచి బయలుదేరిన ఓ మహిళ.. అనుకోని ఘటనలో ప్రాణాలు కోల్పోయింది. ఆ కుటుంబాన్ని తీరని విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే.. విశాఖ సీతమ్మదారలో విషాదం చోటు చేసుకుంది. స్కూటీపై వెళ్తున్న మహిళ పై భారీ వృక్షం పడింది. దీంతో పూర్ణిమ (38)అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన జరిగిన వెంటనే ఆమెకు స్థానికులు సీపీఆర్ చేసే ప్రయత్నం చేశారు. కానీ ఫలించలేదు. వర్షం, గాలి వాన లేకుండానే చెట్టు కూలడం స్థానికంగా కలకలం రేపింది. ఇదే ఘటనలో రోడ్డుపై వెళ్తున్న మరో కారు పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. అయితే ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అలాగే ట్రాక్టర్ పాక్షికంగా ధ్వంసం అయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యంతోనే బీసీలకు అన్యాయం


**(మొదటిపేజి తరువాయి)** కార్యాలయంలో పాకా సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నిర్లక్ష్యంతో బీసీలకి అన్యాయం జరిగిందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితా ఆధారంగా గణంకాలు చేయటం వల్ల మంచి ఫలితాలు ఉంటాయని వివరించారు. 102వ రాజ్యాంగ సవరణ ఆధారంగా బీసీలకు ఉన్న హక్కులను ఇప్పుడు ఉన్న గణంకాలతో సరిచేయడం సాధ్యమవుతుందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో బీసీలకు ఉన్న హక్కులను సైతం కాంగ్రెస్ తుంగలో తొక్కిందని పాకా సత్యనారాయణ విమర్శించారు. బీసీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌కి దక్కిందని పాకా సత్యనారాయణ విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఎప్పుడు బీసీలకు సంబంధించి కమిషన్ వేయలేదని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం బీసీల్లో అట్టడుగున ఉన్న కులాలని వెలుగులోకి తీసుకువచ్చేలా రోహిణి కమిషన్‌ని నియమించారని తెలిపారు. ఈ కమిషన్ ద్వారా అట్టడుగున ఉన్న వర్గాల వారిని సైతం కేటగిరీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని అన్నారు. బీసీల్లో విద్యా, ఉపాధి, సంక్షేమ పథకాలు అమలు చేయటానికి ఈ గణంకాలు ఎంతగానో ఉపయోగపడుతాయని పాకా సత్యనారాయణ వెల్లడించారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు షాక్..

### సిబిల్ లేకపోతే లోన్ రానట్టేనా..?

**రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో లోన్ పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.**

రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో లోన్ పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా




నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. లోన్ అప్లికేషన్‌కు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి అప్లికేషన్‌కి రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించింది. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (%యాదీజ%) సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తుది జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుంది. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుంది. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మొదటి విడతలో సుమారు 5 లక్షల మందికి ఈ పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# ఉగ్రవాదంపై పోరులో భారత్‌తోనే రష్యా..

**(మొదటిపేజి తరువాయి)** ఖండించారు. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి భారతదేశంలోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారన్నారు. అమాయక ప్రజల మరణాలకు ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పహల్గామ్ దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఉగ్రదాడి బాధితులకు న్యాయం



చేయాలన్నారు. ఈ దారుణమైన దాడికి పాల్పడిన నిందితులను, వారికి సహకరించిన వారిని న్యాయం ముందు నిలబెట్టాలని పుతిన్ స్పష్టం చేశారు. భారతదేశం-రష్యా మధ్య ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి తమ నిబద్ధతను ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించారు. 80వ విజయ దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధానమంత్రి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంవత్సరం చివర్లో భారతదేశంలో జరగనున్న వార్షిక శిఖరాగ్ర సమావేశానికి పుతిన్‌ను ఆహ్వానించారు.

# గీత ప్రకారం ఎప్పుడు, ఎలా యుద్ధం చేయాలి..

### శిక్షిస్తారనే భయాన్ని ఎలా సృష్టించాలంటే..

**శ్రీ కృష్ణ పరమాత్ముడు సమస్త మానవాళి కి అందించిన జ్ఞానం భగవద్గీత. న్యాయం- అన్యాయం , ధర్మం- అధర్మంల మధ్య తేడా.. అన్యాయాన్ని అంతం చేయడానికి యుద్ధం చేయాల్సిన ఎదురైనప్పుడు ఏ విధంగా ఆలోచించాలి. వాస్తవంగా శ్రీ కృష్ణుడు యుద్ధం వినాశకరమైనదిగా పేర్కొన్నాడు. అయితే అన్యాయాన్ని, అధర్మాన్ని అంతం చేసి న్యాయాన్ని రక్షించడానికి యుద్ధం అనివార్యం అయినప్పుడు కొన్ని పద్ధతులను పాటించాలని పేర్కొన్నాడు. యుద్ధం ఎప్పుడు, ఎలా చేయాలో శ్రీకృష్ణుడు గీతంలో వివరంగా చెప్పాడు.**

ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారింది. పాకిస్తాన్ చర్యను ప్రపంచవ్యాప్తంగా విమర్శిస్తున్నారు. అదే సమయంలో ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్తాన్‌కు గుణపాఠం నేర్పడానికి భారతదేశం రకరకాల చర్యలను తీసుకుంటూ పాకిస్తాన్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తే పాకిస్తాన్ తన



కార్యకలాపాలను, రెచ్చగొట్టే విధంగా కామెంట్స్ చేయడం ఆపకపోతే భవిష్యత్తులో భారతదేశం.. పాకిస్తాన్ మధ్య యుద్ధ పరిస్థితి తలెత్తవచ్చని చెప్పడం తప్పు కాదు. అయితే యుద్ధం చేయాల్సి వస్తే.. ముందు ఎలా యుద్ధానికి సిద్ధం అవ్వాలి.. యుద్ధం తర్వాత ఆ దేశం పరిస్థితి గురించి భగవద్గీతలో చాలా విషయాలను చెప్పాడు శ్రీ కృష్ణుడు. భగవద్గీత ప్రకారం యుద్ధం ఎప్పుడు చేయాలో తెలుసుకుందాం..

**భగవద్గీతలో యుద్ధం గురించి ఏమి చెప్పాడంటే..** యుద్ధం చేయాల్సిన పరిస్థితి తలెత్తితే మొదట విధ్వంసం జరుగుతుంది. ఎటువంటి పరిస్థితిలోనైనా యుద్ధం మొదటి ఎంపిక కాదని శ్రీ కృష్ణుడు గీతలో చెప్పాడు. అయితే యుద్ధం అనివార్యం అయితే మీరు ఏ లక్ష్యం కోసం పోరాడుతున్నారో.. దానిని సాధించడానికి సమయం పడుతుంది. అటువంటి పరిస్థితిలో యుద్ధం ప్రారంభం కంటే రోజు రోజుకీ వ్యర్థంగా అనిపిస్తుంది. కనుక యుద్ధం మొదలు పెట్టే ముందు మీరు చేసే యుద్ధం లక్ష్యం గురించి ఖచ్చితంగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. యుద్ధానికి ముందు ఇతరుల ఆలోచనలకు ముఖ్య స్థానం ఉంది. అదే విధంగా యుద్ధం చేసే ముందు ఇరువర్గాల వారు పరస్పర సంభాషణలో అభిప్రాయాలను విశాల దృక్పథంతో వ్యక్తపరచడంతో పాటు.. ఒకోకరికొకరు ఇతరుల మాటలను కూడా వినాలి. రెండు పార్టీలు యుద్ధ పరిస్థితిని నివారించడానికి ప్రయత్నించినప్పుడు మాత్రమే శాంతి చర్చలు ఫలవంతం అవుతాయి.


**గీత ప్రకారం ఎప్పుడు యుద్ధం చేయాలంటే..** చర్చల ద్వారా సమస్య పరిష్కారం కానప్పుడు యుద్ధమే ఏకైక మార్గం అని శ్రీ కృష్ణుడు భగవద్గీతలో చెప్పాడు. దీనితో పాటు వైరి జనంలో ప్రతి కణంలో అన్యాయం, అధర్మం, మోసం ఉన్నప్పుడు, పరిస్థితిని మార్చడానికి యుద్ధం అనివార్యం అవుతుంది. అన్ని యుద్ధాలలో న్యాయం అత్యున్నతమైనదిగా పరిగణించబడుతుంది. ప్రతి మానవునికి న్యాయం జరగడం యుద్ధం మొదటి లక్ష్యం కావాలి. న్యాయమైన యుద్ధాన్ని పవిత్ర యుద్ధం అని కూడా అంటారు. భగవద్గీత ప్రకారం యుద్ధం చేసే ముందు ఒక యోధుడికి యుద్ధ పరిస్థితి, శత్రువు, తన సొంత శక్తుల గురించి పూర్తి జ్ఞానం కలిగి ఉండటం చాలా ముఖ్యం. సగం జ్ఞానం ఎల్లప్పుడూ ప్రమాదకరం. ఉదాహరణకు, అభిమన్యునికి చక్రవ్యూహం గురించి అసంపూర్ణ జ్ఞానం మాత్రమే ఉంది. అభిమన్యుడు చక్రవ్యూహంలోకి ప్రవేశించడానికి ఇదే కారణం. అయితే ఆ చక్ర వ్యూహం నుంచి బయటపడలేకపోయాడు. శత్రు పక్షం కౌరవులు దీనిని సద్వినియోగం చేసుకున్నారు. అభిమన్యుడు ధైర్యవంతుడు, పరాక్రమవంతుడు అయినప్పటికీ గెలవలేకపోయాడు.

**యుద్ధాన్ని నివారించే శిక్ష భయం...**గీతలో అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండి.. ఎటువంటి నిరసన వ్యక్తం చేయకపోతే అన్యాయం చేసే వ్యక్తులకు ధైర్యం పెరుగుతుందని శ్రీకృష్ణుడు చెబుతున్నాడు. ఇది అన్యాయాన్ని పెంచుతుంది. కనుక తప్పు, అన్యాయం చేసే వ్యక్తి హృదయంలో శిక్షిస్తారనే భయం ఎల్లప్పుడూ ఉంచాలని శ్రీ కృష్ణుడు చెప్పాడు. యుద్ధం వచ్చే పరిస్థితిని నివారించడానికి.. శత్రువులలో శిక్షిస్తారనే భయాన్ని సృష్టించడం చాలా ముఖ్యం. నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

# ప్రతీకారం తీర్చుకోవడానికి ప్లాన్ రెడీ?

### ప్రధాని మోదీతో రక్షణ కార్యదర్శి కీలక భేటీ!

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. పాకిస్తాన్ పై భారతదేశం కఠిన చర్యలు తీసుకుంటోంది. ఉగ్రవాదం పోరులో అమెరికా, రష్యా సహా అనేక ప్రపంచ దేశాలు భారతదేశానికి అండగా నిలుస్తున్నాయి. ఇదిలా ఉండగా, దేశ రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ ప్రధాని నరేంద్ర మోదీని ప్రధానమంత్రి నివాసంలో కలిశారు. నేవీ, వైమానిక దళ అధిపతుల తర్వాత, రక్షణ కార్యదర్శితో ప్రధాని మోదీ సమావేశం



కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏప్రిల్ 22న, అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్ ఎగువ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన బైసారన్ వద్ద ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ సమయంలో, ఉగ్రవాదులు 26 మంది అమాయకులను దారుణంగా హతమార్చారు. ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువ మంది పర్యాటకులే. 2019 పుల్వామా దాడి తర్వాత జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా భారత్ భావించింది. ఈ దాడి తర్వాత భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 26న, ప్రధానమంత్రి మోదీ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం దాదాపు గంటన్నర పాటు కొనసాగింది. ఇందులో ప్రధాని మోదీ పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి అన్ని దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. 'సైన్యం తన సౌలభ్యం ప్రకారం సమయం, లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం ద్వారా ప్రతీకారం తీర్చుకోవాలి' అని ప్రధాని మోదీ సమావేశంలో అన్నారు. ప్రభుత్వ ఈ నిర్ణయం తర్వాత, పాకిస్తాన్‌లో భయం మొదలైంది. పాకిస్తాన్ సైన్యం ఎల్‌ఓసిపై కాల్పుల విరమణను నిరంతరం ఉల్లంఘిస్తోంది. దీనికి భారత సైన్యం తగిన సమాధానం ఇస్తోంది. మరోవైపు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న పాకిస్థాన్, చౌకబారు మిస్సైల్స్‌ను ప్రయోగిస్తూ, భారత్ దేశాన్ని రెచ్చగొడుతోంది. ఈ నేపథ్యంలోనే అప్రమత్తమైన భారత ప్రభుత్వం ఉగ్రవాదంపై కఠన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే గత ఆదివారం(మే 4) ప్రధానమంత్రి నివాసంలో భారత వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ ప్రధాని మోదీని కలిశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత జరిగిన ఈ సమావేశం జాతీయ భద్రతకు సంబంధించిన విషయాలకు చాలా ముఖ్యమైనది. ఈ సమావేశంలో ఐఏఎఫ్ చీఫ్ వైమానిక దళం సన్నాహాల గురించి ప్రధాని మోదీకి తెలియజేసినట్లు సమాచారం. శుక్రవారం (మే 2) నాడు, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి కూడా లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ఆయన నివాసంలో ప్రధానమంత్రిని కలిశారు. దాదాపు గంటసేపు ప్రధాని మోదీతో జరిగిన సమావేశంలో, నేవీ చీఫ్ నేవీ ప్రస్తుత సన్నాహాల గురించి వివరించారు. ఇటీవల, భారత నావికాదళ యుద్ధనౌకలు అరేబియా సముద్రంలో అనేక నౌకా విధ్వంసక క్షిపణులను ప్రయోగించాయి.

### శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న...
### ఆర్ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు
# పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**తిరుపతి బ్యూరో మే05 సూర్య న్యూస్** జిల్లాలోని శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని సోమవారం ఉదయం రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి దర్శించుకుని,స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం సక్రమంగా వర్షాలు కురవక కరువు కాటకాలతో రాష్ట్ర రైతులు నష్టాలతో అల్లాడి పోయారని, ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురిపించి రైతులు, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా,అవినీతి రహిత సమాజం ప్రసాదించి దేశం సమృద్ధిగా అభివృద్ధి చెందేలా చూడాలని శ్రీవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.

## పెళ్లి రోజు సందర్భంగ అన్నదానం

**యాడికి మే 05 సూర్య న్యూస్ :** మండలంలోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో జానపాటి శ్రీనివాసులు (ప్రెస్), భార్య శ్రీదేవి వారి



29వ పెళ్లిరోజు శుభ సందర్భంగా వారి వంతుగా సహాయం చేయాలని అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు ఉదయకాలము టిఫిను, మధ్యాహ్నం భోజనము సిద్ధపరచి కుటుంబమంతా కలిసి ఆశ్రమంలోని వారికి అన్నదానం చేశారు.వారి కుమార్తెలు వర్షశ్రీ, త్రిష శ్రీ, కుమారుడు వెంకట సాయి మోక్షిత్,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ పౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో భోగేశ్వరుడు

**పామిడి మే 05 సూర్య న్యూస్** జిల్లాలోని సుప్రసిద్ధమైనటువంటి దేవాలయం పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం






స్వామివారికి ప్రత్యేక అలంక రణ చేసి పలు అర్చనలు అభిషేకాలు చేశారు. అనం తరం ఆలయ ప్రధాన అర్చ కుడు రామేశ్వర స్వామి మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటు వంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో ఒక ప్రత్యేకత ఉన్నది ఎందుకంటే గంగానది ఒడ్డున ఈ భోగేశ్వర స్వామికి ప్రత్యేక తో పాటు ఇక్కడ ఉన్నటువంటి స్వామివారిని దర్శించుకుంటే ఎటువంటి కోరికలైనా నెర్వేల్తాయని భక్తు ల విశ్వాసం శ్రీకృష్ణదేవ రాయల కాలం నుండి ఇప్పటివరకు స్వామివారిని దర్శించుకునేందుకు ఆంధ్ర తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రతి సోమవారం వందలాదిమంది భక్తాదులు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఇక్కడ విశేషమని ఆలయ ప్రధాన అర్చకుడు తెలియజేశారు.

### బాలాజీ,ఆదర్శ,షకీలా ఎస్టేట్‌ల...
## మౌలిక వసతులు కల్పించాలి

**ఆదోని మే 05 సూర్య న్యూస్** సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించి తదినంతరం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కి సమస్యలను




ఉద్దేశించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఆదోని మండలంలోని మండగిరి పంచాయతీకి చెందినటువంటి పై కాలనీలో గత పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు.ఇక్కడ నివాసం ఉండబట్టి 10 సంవత్సరాలైనా మా కాలనీలకు త్రాగునీరు మురికి కాలువలో రోడ్లు ఏర్పాటు చేయలేదని వాపోయారు.సుమారు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి త్రాగునీరును తెచ్చుకోవాల్సి వస్తుంది.వర్షాకాలంలో అయితే సరైన రోడ్డు వసతి లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.వర్షపు నీరు పోవడానికి మురికి నీటి కాలువలు లేక ఇళ్ల మధ్యనే నీరు చేరి మా కాలనీలు దుర్గంధ భరతమైపోతున్నాయి.కావున దయచేసి మా కాలనీలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా ఈ కాలనీలోని కొంత భాగానికి కరెంటు స్తంభాలు కూడా లేవు.దీని వల్ల వీధి దీపాలు లేక రాత్రి పూట మేము చీకట్లో నడవాల్సి వస్తుంది. తక్షణమే మా సమస్యను పరిష్కరించలేని ఎడల సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో కాలనీవాసులు సిద్ధి లింగ,ఈసన్న, రాఘవేంద్ర,శంకర్, నరసింహారెడ్డి,నాగరాజు, శ్రీనివాసులు,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప,పిఓడబ్ల్యు మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మణి, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఆఖండ నాయకులు కుమార్, నారాయణ,సౌరప్ప,మహేంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

**జగ్గయ్యపేట మే05 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం గ్రేడ్ 1శాఖా గ్రంధాలయ జగ్గయ్యపేట నందు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా సోమవారం



విద్యార్థులచే కథలు పుస్తకాలు చదివించి వారితో చెప్పించారు.యోగ టీచర్ లీలావతిచే యోగ పై అవగాహన ,ఆహారపు అలవాట్లు చెప్పి యోగా ఆసనాలు వేయించారు. ఉపాధ్యాయులు లక్ష్మణ్ రావు యాక్షన్ సాంగ్స్ జాతీయ గీతాలు నేర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయఅధికారిణి ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్యామల,రమేష్ రాము పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం

### వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు

**జగ్గయ్యపేట మే05 సూర్య న్యూస్** రైతులను వైసీపీ ప్రభుత్వం దగా చేస్తున్నదని వైసీపీ జగ్గయ్యపేట నియోజక వర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వర రావు అన్నారు.వత్సవాయి మండల పరిధిలో ఆలూరుపాడు, వేమవరం మరియు పెనుగంచిప్రోలు మండలం పరిధిలో ఉన్న ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, వెల్లుర్తిపాడు గ్రామాల పరిధిలో ఉన్న తువ్వ కాలవ అక్టోబర్ నెలలో వచ్చిన వరదలకు కోతకు గురై 45 చోట్ల గండిపడింది.ఈ గండ్లు పూడ్చివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 6 నెలలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు ఒక్క గండి కూడా పూడ్చలేదు.రైతులు పైన చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, ఇసుక మట్టి రవాణా పై ఉన్న దృష్టి రైతులకు పొలాల్లో ఇసుక మేటలు తొలగించే దానిపై లేదని విమర్శించారు.ఒకపక్క



రైతులకి ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరలు లేక నానా అవస్థలు పడుతుంటే మరో పక్కన ఈ గండ్లు కూడా పూడ్చక పోవడం దారుణమన్నారు.ఈ గండ్లు పూడ్చకపోతే పొలాలకు నీరు అందదు నీరు వృధాగా పోతుంది.తువ్వకాలవ గండ్లు విషయం లో ఈ ప్రభుత్వం 1 కోటి 60 లక్షలు ఎస్టిమేషన్ వేసిన కూడ ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదన్నారు. ఇసుక మేటలు వేసిన పొలాలకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, జిల్లా కార్యదర్శి చల్లా వైకుంఠరావు, మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గుత్తా శంకర్ రావు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

**చౌడేపల్లి మే0 5 సూర్య న్యూస్:** బోయకొండ గంగమ్మ దర్శనార్థం తిరుపతి నుంచి వచ్చిన ఓ కుటుంబా నికి చేదు అనుభవం ఎదురైంది.అమ్మవారి దర్శ నంకోసం నడచి వెళుతుంగా



ఫణి(10) అనే బాలుడిపై వీధి కుక్కలు దాడిచేశాయి.దీంతో చిన్నారి తొడభాగంలో తీవ్రం గా గాయాల య్యాయి. ఆందోళన చెందిన కుటుం బీకులు వెం టనే బోయకొండ గంగాపురంలోని పీహెచ్సీకి వెళ్లారు అక్కడ వైద్యం చేసేందుకు ఎవరూ లేరు.దీంతో గంగమ్మ ఆలయ పరిపాలన కార్యాలయానికి చేరుకుని తమగోడు వెళ్లబోసుకున్నారు.ఫలితం లేకపోవడంతో బాలుడిని హుటాహుటిన చౌడేపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించాల్సి వచ్చింది.నిత్యం వేలాది మంది విచ్చేసే బోయకొండ ఆలయం వద్ద కనీసం ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు కూడా లేకపోవడంపై భక్తులు మండిపడుతున్నారు.అలాగే పెద్దసంఖ్యలో హల్చల్ చేస్తున్న వీధి కుక్కలను నియంత్రించాల్సిన అవసరముందని కోరుతున్నారు.

### మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో
## చలివేంద్రం ఏర్పాటు

**చింతలపూడి మే 05 సూర్య న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ఆధ్వర్యంలో చింతలపూడి కొత్త బస్ స్టాండ్ లో సోమవారం చలివేంద్రం ప్రారంభించ బడింది. స్థానిక ఆయిల్ మిల్, రైస్ మిల్ యజమానులు మాడా సత్యనారాయణ, మాడా




శ్రీనివాస రావు ఆర్థిక సహాయం తో ఈ చలివేంద్రం నడప బడుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. సత్యనారాయణ, జె. విశ్వేశ్వర రావు, ఎ. రాజారావు, కె. నాగ చిన్నారావు, ఎస్. కిరణ్, ఎం. సామ్యూల్, ఎన్ రాజా, బివిఎస్ఎన్ రాజు, పి. గాంధీ, ఎం. సత్యేంద్ర కుమార్, టి. అప్పారావు, ఆర్ టి సి కంట్రోలర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### చిన్న వయసులో మరణించడం
## చాలా బాధాకరం

కత్రిమల చెన్నకేశవరెడ్డి

**పామిడి మే 05 సూర్య న్యూస్** మండల పరిధిలో కత్రిమల గ్రామం నందు గత రెండు రోజుల కిందట ఇరు వర్గాల ఘర్షణ వలన వడ్డే నాగేంద్ర మరణించారు వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి నాగేంద్ర మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఇలా జరగడం బాధాకరంగా ఉంది ఎందుకంటే అతి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధగా ఉంది ఎందుకంటే అతి చిన్న వయసులోనే గతంలో ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం వారి కుటుంబం ఇష్టపడి పని చేసింది రాబోయే రోజుల్లో మీ కుటుంబానికి పార్టీ అండగా ఉండని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,యువ నాయకుడు తేజేశ్వర్ రెడ్డి ,పురంధర్ రెడ్డి, వడ్డే లక్ష్మీనారాయణ, ధనుంజయ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి ,మహేష్ చౌదరి,ఓంకార్ రెడ్డి,పెద్ద ఎత్తున నివాళులర్పించారు.

### మామిడి రైతులను ఆదుకోవాలని
## రైతు నాయకులు వినతి

**చౌడేపల్లి మే 05 సూర్య న్యూస్ :** చౌడేపల్లి లో ఈమద్య కురిసిన అకాల వర్షాల కారణం గా మామిడి రైతులకు నష్టం వాటిల్లినదని పలమనేరులో మున్సిపల్ ఆఫీసులో జరిగిన గ్రీవెన్స్ కు జిల్లా జాయింట్ కలెక్టరుకు వినతి పత్రాన్ని సమర్పించిన జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమాపతి నాయుడు జిల్లా జాయింట్ కలెక్టరు తో మాట్లాడుతూ జిల్లాలో మామిడి తోటలపై గత నెలరోజులుగా అకాల భారీ



వర్షాలు బలమైన ఈదురుగాలులకు భారీ ఉరుములతో కురిసిన వర్షాలకు ఉద్యాన పంటలు 40 శాతం పంట పూర్తిగా నేల పాలైంది జిల్లాలో సుమారు 1.12 లక్షల హెక్టార్లలో మామిడి ఫలసాయంపై.సుమారు 60 వేలమంది పైన మామిడి ఫలసాయంపైన ఆధారపడి జీవిస్తున్నారు సంవత్సరం పొడవునా తోటలను దున్న కారకాలు ఎరువులు మందులు పిచికారీ అనేక రకాల పెట్టుబడులకు వేలకు వేలు అప్పులుచేసి పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు ఇప్పటి వరకు మామిడి పంటలకు నష్టపరిహారం ఏ ప్రభుత్వం ఇవ్వలేదు.పంటలకు ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే విపత్తుల కారణంగా పంటలపై ప్రతి యేటా మే నెలలో కురిసే అకాల భారీ వర్షాలు బలమైన ఈదురుగాలులు వడగళ్ళతో కూడిన భారీ వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిని నేలపాలౌతున్నాయి రైతులు పండించిన పంటలన్నీ చేతికందక పూర్తిగా నష్టపోతూనే ఉన్నారు గత ప్రభుత్వంలో కూడా మామిడి రైతులకు ప్రాదాన్యత ఇవ్వలేదు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అయినా మామిడి రైతులను ఆదుకుంటుందని అనుకుంటే ఏమి లేదని అంటున్నారు ఈ మద్యన కురిసిన అకాల భారీ వర్షాలకు మామిడి తోటల్లో కొమ్మలు విరిగి చెట్లలోని కాయలు నేలపాలైనాయి మామిడి తోటలే కాకుండా ఉద్యాన పంటలు అన్ని పూర్తిగా దెబ్బతింది ఈ విషయాన్ని హార్టికల్చర్ వారు మామిడి తొటలను పరిశీలించడాని వచ్చినపుడు నేల పాలైన మామిడి తోటలను పరిశీలించారు వారు మాట్లాడుతూ వర్షాలకు పంట పూర్తిగా రాలిపోతే కూడా ఏమి ఇవ్వరు మామిడి కొమ్మలు పూర్తిగా విరిగిపోయి వేళ్ళతో పెకలించి వేళ్ళు తేలితే అలాంటి వాటికి మాత్రమె ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుందని తెలిపారు ప్రస్తుతం ఈసారి మామిడి రైతులకు ఇన్సూరెన్స్ కట్టుకోవాలని ఒక ఎకరానికి 17.50 రూపాయలు చొప్పున చాలా మంది ఇన్సూరెన్స్ చేసుకున్నారు కానీ ప్రకృతి వైపరీత్యాల కారణంగా సంభవించే విపత్తుల కారణంగా నష్టమైన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి కానీ గత ప్రభుత్వంలో అమలు పరిచిన జీవోను మార్చక ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు కానీ ప్రస్తుత కొత్త జీవో ప్రవేశపెట్టిఉంటే రైతులకు ఎందుకు నష్టపరిహారం ఇవ్వరు అకాల వర్షాల కారణంగా నష్టమైన ఉద్యాన పంటలకు. ప్రభుత్వం స్పందించి నష్టమైన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జిల్లా జాయింట్ కలెక్టరుకు వివరించారు.

## చారాల విల్లేజ్ హెల్త్ క్లినిక్ సందర్శించిన వైద్యాధికారి

**చౌడేపల్లి మే05 సూర్య న్యూస్ :** మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లోని వైద్యాధికారి పవన్ కుమార్ చారాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శించి రికార్డులు రిజిస్టర్లు చూసి అప్ టు డేట్ చేయమని సూచించారు.గర్భవతులకు బాలింతలకు



మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.యం.యల్. హెచ్.పి లు సమ్మె లో ఉన్నందున ఏయన్. యం లు పూర్తి బాధ్యత తీసుకోవాలని తెలిపారు.హై రిస్క్ గర్భతులని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని చెప్పారు.యన్. సి. డి సర్వే త్వరతగతిన పూర్తి చేయాలని అన్నారు.ప్రతి అంగన్వాడీ లో జరుగు కిషోరి వికాసం కార్యక్రమం లో పాల్గొనాలని చెప్పారు.ప్రతి గర్భిణీ స్త్రీ కిల్కారీ కాల్స్ చేయాలని తెలిపారు.అన్ని ఇండికేటర్స్ 100 శాతం సాధించాలని తెలిపారు.కార్యక్రమం లో ఏ.యన్.యం ఉషా,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించండి

### లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మే 05సూర్య న్యూస్:** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని, అదే విధంగా రీఓపెన్ అయిన అర్జీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు..అలాగే గడువు లోపు అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పిజిఆర్ఎస్ కి సంబంధించి వచ్చిన అర్జీలు



సక్రమంగా పరిష్కారం అయ్యాయా లేదా అని ఆయా శాఖల జిల్లా అధికారులు ఆడిట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 26, కర్నూలు ఆర్డీఓ వద్ద 25, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, సర్వే ఏడి వద్ద 2, అటవీశాఖ, పంచాయతీ రాజ్, సివిల్ సప్లైస్, మత్స్య శాఖ కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆర్ ఎమ్ పి చేతుల్లో పేద ప్రజల ప్రాణాలు

**నకిలీ ఆర్ఎంపి చేతుల్లో మరో మహిళ మృతి అత్యంత బాధాకరం:గౌని ప్రతాప్ రెడ్డి**

**రాయదుర్గం మే 05 సూర్య న్యూస్** ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తక్షణమే పేద ప్రజల ప్రాణాలకు కారకులు అవుతున్న నకిలీ ఆర్ ఎమ్ పి లపై చర్యలు తీసుకొనేలా చొరవ




చూపాలన్నారు నకిలీ ఆర్ ఎమ్ పి చేతుల్లో పేద ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు పట్టించుకోకపోవడం ఏంటి.? విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిఎం అండ్ హెచ్ ఓ ను తక్షణమే సస్పెండ్ చేయాలని బీసీవై పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్ రాయదుర్గం పట్టణంలో బళ్లారి రోడ్డు వద్ద ఉన్న మూసా క్లినిక్ లో ఆర్ఎంపీ వైద్యం వికటించి రెండో ప్రాణం కోల్పోవడం అత్యంత ఘోరమని , ఇది ముమ్మాటికి జిల్లా వైద్యాధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని బిసివై పార్టీ రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు , న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గం పట్టణంలోని బీసీవై పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.40 రోజుల క్రితమే ఖలీల్ క్లినిక్ లో నకిలీ ఆర్ఎంపీ చేతుల్లో ఓ చిన్నారి మృతి చెందిన విషయం మరవకముందునే, పై తోటకు చెందిన బోయ పార్వతమ్మకి నిన్నటి రోజు మూసా క్లినిక్ నకిలీ ఆర్.ఎం.పి వైద్యులు అందించిన వైద్యం వికటించి మృతి చెందిందన్నారు.విషయం బయటకి పొక్కకుండా బేర సారాలతో డీలింగ్ చేయడం ఏంటంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారికి రాయదుర్గం ప్రజల ప్రాణాల పట్ల ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని, లెక్కలేదని విమర్శించారు. తాను అనేకసార్లు డి ఎం హెచ్ ఓ కు కాల్స్ చేస్తున్నప్పటికీ రిసీవ్ చేసిన పాపాన పోలేదన్నారు. మీడియా ముందు సైతం డీఎం అండ్ హెచ్ ఓ కు కాల్ చేసినప్పటికీ రిసీవ్ చేయలేదన్నారు. తక్షణమే వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యయహరిస్తున్న డీఎం అండ్ హెచ్ఓ పై చర్యలు తీసుకొని పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ ఆర్.ఎం.పి వైద్యుల చేతుల్లో ప్రాణం పోతే మూడు లక్షలే అంటూ ప్రజానీకానికి అధికారులు సూచనలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తక్షణమే నకిలీ ఆర్ఎంపీ లపై చర్యలు తీసుకొని రాయదుర్గం పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నకిలీ ఆర్ఎంపి వైద్యులను కట్టడి చేయడంలో జిల్లా యంత్రాంగం మొత్తం విఫలం చెందిందన్నారు.ఆంధ్రప్రదేశ్ లో రాయదుర్గం కూడా ఒకటి ఉందని..మా రాయదుర్గం పేద ప్రజల పై దృష్టి సాదించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులను ప్రతాప్ రెడ్డి కోరారు.గత నాలుగు నెలల్లోనే నలుగురు రాయదుర్గం నియోజకవర్గం కి చెందిన పేద ప్రజలు నకిలీ ఆర్ఎంపి చేతుల్లో బలిఅయ్యారన్నారు.

# వీరాపురం పంచాయతీలో భూ రీసర్వే ప్రారంభం

**చిలమత్తూరు మే 05 సూర్య న్యూస్ :** మండల పరిధిలో నీ వీరాపురం పంచాయతీ పరిధిలోని రైతులు కు చెందిన భూముల సరిహద్దు నిర్ణయించే కార్యక్రమం మండల



రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశాలు తో మండల సర్వేయర్ కోదండ పానీ అధ్యక్షున సోమవారం రైతుల పొలాల్లో ప్రారంభం అయింది, పంచాయతీ లో ఉన్న రైతలుకు చెందిన ప్రతి ఎకరం కు కూడా హద్దులు నిర్ణహించడం జరుగుతుందని, పంచాయతీ లో 4 గ్రూప్ లుగా విభజించి సామజిక సర్వే రైతుల సమక్షంలో జరుగుతుందని, రైతులు భూములకు చెందిన 1బి లు, ఆధార్, ఫొటో, అకౌంట్ బుక్, మరియు భూమికి సంబంధించిన డాక్యుమెంట్ తీసుకొని సంబందించిన భూముల దగ్గర ఉండి హద్దులు చూపించు కోవాలని మండల సర్వేయర్ కోదండపాణి తెలిపారు,సమస్యలు పరిష్కారం కోసం వి. ఆర్. ఓ తో కలవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ కోదండ పానీ, విలెజ్ వి. ఆర్. ఓ హర్షిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సి. ఐ. టి. యుః ఆద్వర్యం లో ఘణంగా కార్లమాక్స్ జయంతి

**చౌడేపల్లి మే 05 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో సి. ఐ. టి. యూ ఆద్వర్యం లో ప్రపంచ కార్మిక పితామహుడు కార్లమాక్స్ 207 వ జయంతిని ఘనంగా నిర్వహించడం




జరిగింది.ఈ సందర్భంగా సి.ఐ.టి.యూ నాయకులు డాక్టర్ చంద్ర మాట్లాడుతూ నేడు కార్మికులకు ప్రపంచం వ్యాప్తంగా గుర్తింపు ఉందంటే ఆ మహానుభావులు కారణం అని, ఆయన సాటి కార్మికుల కష్టాలు చూసి కలత చెంది అసంఘటిత కార్మికులను ఒకతాటి పైకి తీసుకొని రావాలని భావించి ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదం తో కార్మికులు ఒకతాటి పైకి వచ్చి సంఘాలను ఏర్పాటు చేసుకున్నామని ఆయన అన్నారు.ఈ కార్యాక్రమం లో కే. వి. పి. యస్ వాసు, బ్యాంకు రెడ్డెప్ప, కృష్ణమూర్తి, బస్టాండ్ శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో... ఉచిత సీట్లు - దరఖాస్తుల ఆహ్వానం

**చిలమత్తూరు మే05 సూర్య న్యూస్ :** 2025-26 విద్యా సంవత్స రానికి గాను మండలంలోని ప్రైవేట్ అన్ఎయిడెడ్ పాఠశాలల్లో 1వతరగతికి 25% ఉచిత సీట్లు కేటాయించబడనున్నాయి. అనాథలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా బలహీన ఓసీలకు ఇది వర్తిస్తుంది. ఆన్లైన్ దరఖాస్తులు మే 2 నుంచి 19 వరకు స్వీకరించబడతాయి. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేయవచ్చు. అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాశాఖాధికారి పద్మప్రియ కోరారు.

# 11 మంది రైతులకు 32.71 ఎకరాల డి నోటిఫై పత్రాల పంపిణీ

**దీర్ఘకాల అపరిష్కృత భూ సమస్యలకు పరిష్కారం...జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**

**నంద్యాల మే 05 సూర్య న్యూస్:** చుక్కల భూములు, 22 ఏ1 భూములు నిషేధిత జాబితాలో వుండి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 11 మంది రైతులకు డీనోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డి నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూసమస్యలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించి నిషేధిత జాబితా నుండి 11 మంది రైతులకు 32.71 ఎకరాల విస్తీర్ణం గల డి నోటిఫై పత్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 %గూ%1 భూములు గత ఐదారు సంవత్సరాల నుండి వివిధ సమస్యలతో పెండింగ్లో ఉండి పరిష్కారం కానీ సమస్యలను సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత తహశీల్దార్లు, ఆర్డీఓలు, సెక్షన్స్ సిబ్బంది త్వరితగతిన భూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. బాధిత సర్వే నంబర్ల రైతులను ఐజిఆర్ఎస్ నిషేధిత జాబితాలో డీనోటిఫై చేయాలని సంబంధిత రిజిస్ట్రార్ లను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వెబ్ ల్యాండ్ పోర్టల్ లో అప్డేట్ చేయడంతో పాటు డీనోటిఫై పత్రాలు ఇచ్చిన నిషేధిత భూముల నుండి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు.దీర్ఘకాలిక భూ సమస్య బాధితులైన 11 మందికి




కలెక్టర్ డి నోటిఫై పత్రాలను అందజేశారు. అందులో సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామ నివాసి నాయక్ నజీర్, %o/శీ%.నబీ సాహెబ్, సర్వే నంబరు.143 లో 4.27 ఎకరాలు, సిరివెళ్ల మండలం, బోయలకుంట గ్రామ నివాసి కంచర్ల వీరారెడ్డి, సర్వే నంబరు.506 లో 1.48 ఎకరాలు, నంద్యాల అర్బన్ మండలం, మూలసాగరం గ్రామ నివాసి ఎన్.రవికాంత్ రెడ్డి, సర్వే నంబరు.684-బి1ఎలో 0.25 ఎకరాలు, సర్వే నంబరు.687-2ఎలో 0.22 ఎకరాలు, రుద్రవరం మండలం, ఎర్రగుడిదిన్నె గ్రామ నివాసి ఆలమూరు పెద్దకేశవులు, ఆలమూరు చిన్నకేశవులు %o/శీ%.చెన్నయ్య, సర్వే నంబరు.489-3లో 2 ఎకరాలు, సర్వే నంబరు.489-4లో 0.21 ఎకరాలు, నంద్యాల రూరల్, చాపిరేవుల గ్రామ నివాసి ఎర్రబోలు బ్రహ్మేశ్వర రెడ్డి, సర్వే నంబరు.183/1ఎలో 0.67 ఎకరాలు, ఆళ్లగడ్డ మండలం, పి.చింతకుంట్ల గ్రామ నివాసి ఈడిగ పెద్ద నరసింహుడు, %o/శీ%.ఈ.చిన్న నరసింహుడు, సర్వే నంబరు.501/ఎలో 2.44 ఎకరాలు, కొలిమిగుండ్ల మండలం, తొల్లమడుగు





భానుముక్కల గ్రామ నివాసి మొలకల గోపాల్ రెడ్డి, మొలకల లక్ష్మీదేవి, సర్వే నంబరు.619/1 లో 2.11 ఎకరాలు, బనగానపల్లె మండలం, కృష్ణగిరి గ్రామ నివాసి చింతమాను మద్దిలేటి, సర్వే నంబరు.163లో 1.51 ఎకరాలు, బనగానపల్లె మండలం, కృష్ణగిరి గ్రామ నివాసి ఈడిగ సుబ్బమ్మ, సర్వే నంబరు.17లో 6.50 ఎకరాలు, బనగానపల్లె మండలం, బనగానపల్లె గ్రామ నివాసి కె.గురెడ్డి, %o/శీ%.లేట్ గురెడ్డి, నాగ పినాకిని రెడ్డి, %o/శీ%.లేట్ నాగేశ్వర రెడ్డి, సర్వే నంబరు.153-1ఎలో 2.50 ఎకరాలు, మిడ్తూరు మండలం, రోళ్లపాడు గ్రామ నివాసి బిడుగు %o/శీ%.మున్నయ్య, సర్వే నంబరు.618/1లో 8.55 ఎకరాలకు డి నోటిఫై ఉత్తర్వుల పత్రాలను సంబంధిత బాధిత రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని, భావోద్వేగంతో వెలిబుచ్చుతూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు..!

**ప్రభుత్వం కీలక నిర్ణయం..!**

**పినపాక మే05 సూర్యన్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.గత కొంతకాలంగా




ఆలస్యమవుతున్న సర్పంచ్ ఎన్నికలను 2025 జూలైలో నిర్వహించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తోంది.ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికలు, ముఖ్యంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు, గతంలో వివిధ కారణాల వల్ల వాయిదా పడ్డాయి. పెండింగ్లో ఉన్న ఈ ఎన్నికలను త్వరగా నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లో పాలనా వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం స్థానిక నాయకులు, ప్రజల నుంచి ఆసక్తిని రేకెత్తిస్తోంది.పెండింగ్ బిల్లులపై ఆందోళనఇటీవల తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, ప్రభుత్వానికి బహిరంగ లేఖ రాసింది. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు గత ఏడాది కాలంగా చెల్లించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది.ప్రభుత్వ ఆదేశాలు, ఏర్పాట్లుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్, ఓటరు జాబితా తయారీ, నామినేషన్ ప్రక్రియ వంటి అంశాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలో వివరణాత్మక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.ప్రజలు, రాజకీయ పక్షాల నుంచి స్పందనస్థానిక సంస్థల ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, పాలనలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఎన్నికల నిర్వహణతో పంచాయతీలకు కొత్త నాయకత్వం లభించనుంది. రాజకీయ పక్షాలు ఇప్పటి నుంచే తమ అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దృష్టి సారించే అవకాశం ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రధాన పక్షాలు ఈ ఎన్నికల్లో ఆధిపత్యం కోసం తీవ్రంగా పోటీ పడే అవకాశం కనిపిస్తోంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జూలై 2025లో నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం గ్రామీణ పాలనలో కొత్త ఊపిరి లభించే అవకాశం ఉంది. అయితే, సర్పంచులు లేవనెత్తిన పెండింగ్ బిల్లుల సమస్యను పరిష్కరించడం, ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం వంటి అంశాలు ప్రభుత్వానికి సవాళ్లుగా మారనున్నాయి.ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచే అవకాశం ఉంది.

# 20న జరుగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు

**రాయదుర్గం మే 05 సూర్య న్యూస్ :** దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఒకరోజు సమ్మె చేపడుతున్నట్లు తెలియజేస్తూ మున్సిపల్ కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారికి మరియు మున్సిపల్ చైర్ పర్సన్ గారికి





సమ్మె నోటీసును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, దేశంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెను చేపడుతున్నట్లు తెలియపరిచారు. ప్రధానంగా లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఆప్కాస్ ప్రవేట్ ఏజెన్సీలను అనుమతించవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలకు సంబంధించిన జీవోలను జారీ చేయాలని, 12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మెను చేపడుతున్నట్లు, ఈ సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రాము మరియు కార్మికులు అశోక్ రాజు ఆదిలక్ష్మి వన్నూరమ్మ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు... మార్గదర్శిల జాబితాను సిద్ధం చేయండి

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక నివేదికలు ఇవ్వండి**

**ఇళ్ల నిర్మాణాలకు పొసెషన్ సర్టిఫికెట్లు జారీ చేయండి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 05సూర్య న్యూస్:** పి4 సర్వే ద్వారా గుర్తించిన బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శికులను అన్వేషించి మండలాల వారీగా జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అభివృద్ధి అంశాలపై సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు పి4 (ప్రజా-ప్రైవేట్-ప్రజల భాగస్వామ్యం) సర్వే ద్వారా మండలాల వారీగా గుర్తించిన 43,021 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని చేయూత నిచ్చేందుకు మార్గదర్శికులను గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 458 మంది మార్గదర్శకులను మాత్రమే గుర్తించారని, మండలాల వారీగా సంపన్న కుటుంబాల




మార్గదర్శకులను గుర్తించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు తమ పరిధిలోని లక్ష్యాల సాధనపై సంబంధిత మండల స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించుకొని నిర్దేశిత ప్రగతి సాధించేలా కృషి చేయాలన్నారు. బ్యాంకింగ్ రంగంలో గత ఏడాది కంటే ఈ ఆర్థిక సంవత్సరం 19 శాతం అదనపు రుణాలు ఇచ్చేందుకు ప్రణాళిక నివేదికలు ఇవ్వాలన్నారు.జిల్లాలో 26,139 మంది ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని ఇప్పటివరకు 12,651 ఇళ్లకు మాత్రమే పొసెషన్ సర్టిఫికెట్లు మంజూరు చేశామని... మండలాల వారీగా సంబంధిత లబ్ధిదారుల డేటాను తీసుకొని పొసెషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో చాలా వెనుకబడి ఉన్నామని ఆర్డీఓలు, తహశీల్దార్లు బాధ్యతగా తీసుకొని గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### టేకులోడు ఎం.జె.పి పాఠశాలలో రూ.85 లక్షలతో

# డైనింగ్ హాల్ నిర్మాణం

**ముఖ్య అధితితూ లు గా యం. ఎల్. ఏ నందమూరి బాలకృష్ణ దంపతులు**

**చిలమత్తూరు మే 05 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే (ఎం.జె.పి) గురుకుల పాఠశాలలో రూ.85 లక్షల కార్పొరేట్ సోషల్





రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) నిధులతో నిర్మించనున్న నూతన డైనింగ్ హాల్ నిర్మాణానికి సోమవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, వసుంధర దేవి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్.డి.టి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఆర్.డి.టి సంస్థ సహకారంతో నిర్మిస్తున్న ఈ డైనింగ్ హాల్ విద్యార్థులకు భోజన సౌకర్యాన్ని మెరుగుపరచ డంతో పాటు, వారికి ఆహ్లాదకరమైన వాతావర ణాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే బాలకృష్ణ తెలిపారు. ఈ ప్రాజెక్టు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఆర్.డి.టి సంస్థ సహకారం అభినందనీయమని అన్నారు.పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఈ నూతన డైనింగ్ హాల్ నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, శ్రీనివాసరావు,సురేంద్ర,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కొడికొండ బాలాజీ.తిప్పరెడ్డి నందీశప్ప, మల్లికార్జున, శ్రీదేవి, విజయ్ కుమార్, సర్పంచ్ బయప రెడ్డి,ఎంపిడిఓ రమణ మూర్తి. సంబంధించిన అధికారులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### అందరి ఆమోదంతో అద్భుతమైన

# గ్రామ కమిటీలు

**గ్రామ అభివృద్ధిలో గ్రామ కమిటీలది కీలక పాత్ర**

**ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్**

**ఉదయగిరి మే 05 సూర్య న్యూస్** అందరి ఆమోదంతోనే అద్భుతమైన గ్రామ కమిటీలను నియమిస్తున్నామని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం





దుత్తలూరు మండలం ఏరుకొల్లు గ్రామం పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ ఏర్పాటుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ముందుగా గ్రామ సమస్యలు అభివృద్ధి ప్రణాళికలో ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. అనంతరం మండల నాయకులు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి గ్రామ కమిటీలు అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. చిన్న చిన్న మనస్పర్థలు వీడీ ఐక్యమత్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, మండల కన్వీనర్ వెంకటరత్నం, మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, సీనియర్ నాయకులు ఉండేలా గురువారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు సుబ్బరాయుడు, చీదర్ల మల్లికార్జున, చేజర్ల భాస్కర్ రెడ్డి, లెక్కల వెంగళ రెడ్డి, గ్రామ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి 66 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జి బిందు మాదవ్**





**కాకినాడ బ్యూరో మే 05 సూర్య న్యూస్** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.ఈ కార్యక్రమమునకు 66 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# కిలో టమాటా రు. 4.70 మాత్రమే

**చౌడేపల్లి మే05 సూర్య న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం,పులిచెర్లలో మండలాల్లో రైతులు దోస సాగు చేసి నష్టాలు



పాలవుతున్నారు టమాట సాగులోను అదే నష్టాలను చవిచూస్తున్నారు. టమాట ధర మార్కెట్లో దారుణంగా పడిపోయింది ని ఆవేదన చెందుతున్నారు. 30 కిలోల టమాట బాక్సు 110 రూపాయలకు వ్యాపారులు రైతుల నుంచి కొనుగోలు చేశారు. కిలో టమాట రు. 4.70 వంతున వ్యాపారులు రైతులకు చెల్లించారు ప్రస్తుత ధరలు కూలీలకే సరిపోవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు టమాట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన షేక్ సుహానకు

# మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అభినందనలు

**బనగానపల్లె నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 8 వ తరగతి చదువుతున్న షేక్ సుహాన**

**షేక్ సుహాన జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సాధించడం మనందరికీ గర్వకారణం అన్న మంత్రి**

**క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**నంద్యాల/బనగానపల్లె మే 05సూర్య న్యూస్:** జాతీయ స్థాయి టార్గెట్ బాల్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని షేక్ సుహానను రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టును మొదటి స్థానంలో నిలిపిన షేక్ సుహానాను ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోమవారం తన ఛాంబర్ లో ప్రత్యేకంగా అభినందించారు. గత నెల 25 నుండి 29వ వరకు ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో జరిగిన జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో విద్యార్థిని షేక్ సుహానా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించడం.ఈ జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి స్థానంలో నిలిచి విజేతగా నిలవడం మనందరికీ గర్వకారణమని మంత్రి తెలిపారు.బనగానపల్లె విద్యార్థిని రాష్ట్ర జట్టులో స్థానం



సంపాదించి.. రాష్ట్ర జట్టు తరపున ఆడి జాతీయ స్థాయిలో బనగానపల్లె నియోజకవర్గానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇందుకు ప్రోత్సహించిన ఆమె తల్లిదండ్రులు, నెహ్రూ హైస్కూల్ యాజమాన్యానికి, వ్యాయామ ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. క్రీడల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో ప్రతిభ చూపడం సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడూరు హరినాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కోడూరు కమల్ తేజా రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కోడూరు రవితేజా రెడ్డి, వ్యాయామోపాధ్యాయులు విద్యార్థిని షేక్ సుహానాను అభినందించారు.

### కోవూరు ని అభివృద్ధికి...

# చిరునామాగా మారుస్తా

**పెళ్లకూరు కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పిస్తాం**

**స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి**

**కోవూరులో త్వరలో అన్న క్యాంటిన్ సేవలు అందుబాటులోనికి రానున్నాయి.**

**కోవూరులో 4,5,6 వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**కొవ్వూరు మే 05సూర్య న్యూస్ :** గ్రామాలలో తాగునీరు, రోడ్లు, డ్రైన్లు, లాంటి మౌళిక సదుపాయాలు కల్పించి తనను భారీ మెజారిటీతో గెలిపించిన కోవూరు నియోజకవర్గ





ప్రజలకు త్రాగునీరు రోడ్లు సైడ్ కాలువలు వీధి దీపాలు లాంటి మౌలిక వసతులు కల్పించి వారి రుణం తీర్చుకుంటాననీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చెప్పారు. సోమవారం ఆమె కోవూరు పంచాయతి పెళ్లకూరు కాలనీ పరిసరాలలోని 4,5,6 వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారాన్ని తలపించేలా రెవెన్యూ, పంచాయతి మరియు సచివాలయ సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇల్లిల్లూ తిరుగారు. ఈ సందర్భంగా మహిళలు మంగళ హారతులతో అపూర్వ స్వాగతం పలికారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు, ఇళ్ల స్థలాలు తదితర సమస్యలపై స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. రానున్న మలి విడత 15 వ ఆర్థిక సంఘ నిధులతో పెళ్లకూరు కాలనీలో రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని కోరారు. సర్పంచ్ మరియు పంచాయతి అధికారులు మెరుగైన పారిశుధ్య నిర్వహణ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులు, నాయకులు ప్రభుత్వ పథకాలు వాటికి కావాల్సిన అర్హతల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతుందన్నారు. గత నెల 16 వ తేదిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు పంచాయతిలోని 8,9 వార్డులలో పబ్లిక్ గ్రీవెన్స్ సందర్భంగా స్థానికులు ఆమె దృష్టికి తెచ్చిన పలు సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం చూపిన వైనాన్ని ఆమె ప్రజలకు వివరించారు. కోవూరు పంచాయతి పరిధిలోని. గుంట కయ్యలు ప్రాంతంలో 11 లక్షలతో సిసి రోడ్డు, 4 లక్షల 60 వేలతో సైడ్ డ్రైన్లు 1 లక్ష 30 వేలతో తాగునీటి బోర్ మరియు 1 లక్ష 44 వేలతో ఇంటింటికి కొళాయి పైప్ లైన్ పనులను చేసినట్లు ఆమె ప్రజలకు వివరించారు. తాలూకా ఆఫీసు రోడ్డులో 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న "అన్నక్యాంటిన్" నిర్మాణ పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించి కొత్త కాంట్రాక్టర్ కు పనులు అప్పగించినట్లు ఆమె తెలిపారు. మరి కొన్ని నెలలలో కోవూరులో "అన్నక్యాంటిన్" సేవలు అందుబాటులోనికి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, కోవూరు సర్పంచి యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి. స్థానిక నాయకులు గాదిరాజు అశోక్, పిచ్చుక మధుసూదన్, బెల్లంకొండ విజయ్, చప్పిడి సాయి, బెల్లంకొండ గోవిందు, టవి కుమార్, కాసారం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### మచ్చా సాంబశివరావు వర్ధంతి సందర్భంగా

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మే05 సూర్యన్యూస్:** పట్టణంకి చెందిన రజిని ట్రస్టు-రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో విజయవాడకు చెందిన మచ్చా సాంబశివరావు వర్ధంతి సందర్భంగా ధర్మవరం



రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్య క్రమంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోజున మచ్చా సాంబశివరావు వర్ధంతి సందర్భంగా వారి కుమార్తె మచ్చా నాగమణి ( బుజ్జి ) సహకారంతో అభాగ్యులకు అన్నదానంచేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు.ట్రస్ట్ సభ్యులు నాగరాజుమాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్నవాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, చంద్రశేఖర్ రెడ్డి, కన్నా వెంకటేష్,నాగ రాజు, జయ ప్రకాష్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు గ్రంథాలయాలను..

# సద్వినియోగం చేసుకోండి

**:లైబ్రరీయన్ రాజేశ్వరి**

**కొడవలూరు మే 05సూర్య న్యూస్:** ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కొడవలూరు గ్రంథాలయ లైబ్రరీ యన్ రాజేశ్వరి చెప్పారు. ఆమె సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా గ్రంథాలయంలో సభ్యత్వం రత్నం స్కూల్ విద్యార్థిని ఎన్ సున్నుతి కి సభ్యత్వం కల్పించారు.ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉంటే



గ్రంథాలయంలోని పుస్తకాలను ఇంటికి తీసుకుని వెళ్లి చదువుకోవచ్చు అన్నారు.విద్యార్థుల చే గేమ్స్ ,సృజనాత్మక కృత్యాలు చేయించడం జరిగిందన్నారు.

# పెద్దిరెడ్డిచే ఉరుషే షరీఫ్ పోస్టర్ల ఆవిష్కరణ

**చౌడేపల్లి మే 05 సూర్య న్యూస్ :** మండలంలోని దుర్గ సముద్రం వంచాయతీ దాదేపల్లిలో మే 24, 25 తేదీల్లో ఉరుషే షరీఫ్ నిర్వహిం చనున్నారు. ఈమేరకు మాజీ మంత్రి, వుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిచే తిరుపతిలో పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది.మండల వైకాపా



అధ్యక్షుడు గౌడప్ప గారి నాగభూషణరెడ్డి, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్ రాజు,దాదేపల్లి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీశైలం స్వామివారి ఆలయంలో హుండీ దొంగతనం

**శ్రీశైలం(దేవస్థానం) మే 05 సూర్య న్యూస్** శ్రీశైలం దేవస్థానంలో శ్రీ మల్లికార్జున స్వామి గర్భగుడిలోని క్లాత్ హుండీలో దొంగతనం జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శ్రీశైలం సిఐ ప్రసాదరావు తెలిపిన వివరాల మేరకు 1.5. 2025న ఉదయం 10:57 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు శ్రీ మల్లికార్జున స్వామి గర్భగుడి ముందుగా క్లాత్ హుండీని కోసి హుండీలోని కొంత డబ్బును దొంగలించారని దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎం.మల్లికార్జున ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. దేవస్థానం పరిధిలోని సీసీ కెమెరాలు ఆధారంగా ముద్దాయిలను గుర్తించి మే 4వ తేదీన ఉదయం 11 గంటల సమయంలో ఉచిత దర్శన క్యూ లైన్ ల వద్ద నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి వారి



గర్భగుడి ముందు గల క్లాత్ హుండీ నీ కోసి హుండీలో నుండి దొంగిలించిన రూ.10, 150/- డబ్బును పంచాయితీదారుల సమక్షంలో స్వాధీన పరుచుకొని కోర్టుకు తరలించడం అయినదని తెలిపారు. ముద్దాయిల వివరాలు:-సంగనమోని రమేష్ (34) కల్వరాల గ్రామము, వీపనగండ్ల మండలము, వనపర్తి జిల్లా, తెలంగాణ రాష్ట్రము. కె.లక్ష్మి (30) కేరాఫ్ రమేష్, కనేకల్ రోడ్డు, డ్రైవర్స్ కాలనీ, ఉరవకొండ టౌన్, అనంతపూర్ జిల్లా. ఇంకా ఇద్దరు మైనర్ బాలురు బిక్కవోలు మండలం తూర్పుగోదావరి జిల్లా చెందిన వారుగా గుర్తించామన్నారు.

సూర్య



## జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి

**జాబ్ మేళా పోస్టర్లను విడుదల చేసిన మంత్రి సవితమ్మ**

**అనంతపురం/పెనుకొండ మే 05సూర్య న్యూస్:** నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని మంత్రి





సవితమ్మ అన్నారు. ఈ నెల 13 వతేదీన పెనుకొండ లోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఆవరణంలో మెగా జాబ్ మేళాను ప్రారంభిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. ఈ జాబ్ మేళాలో పలు కంపెనీలో పాల్గొని దాదాపు2000 మందికి కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.

## అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించాలి

**ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్వాన్**

**గుంతకల్లు మే 05 సూర్య న్యూస్ :** గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ కి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ



సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్వాన్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల వారు ప్రభుత్వ నియమ నిబంధనలను విరుద్ధంగా గుంతకల్లు పట్టణ వ్యాప్తంగా 10వ తరగతి మరియు ఇంటర్ మీడియాట్ ఫలితాల ఫ్లెక్సీలను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెట్టేందుకు ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటువంటి అనుమతులు లేకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య కోరుతున్నాం అదేవిధంగా విద్యాశాఖ అధికారులు నూతన విద్య సంవత్సరనికి ముందుగానే ప్రచారాలు చేస్తున్నారు. ప్రభుత్వం చెప్పినప్పటికీ కూడా ప్రచారాలు ఆపకుండా ప్రభుత్వ విద్యాసంస్థల పునాదులను కుల్లగొట్టేందుకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం నడుస్తుంది దీనిపైన చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు ముస్తఫా, హర్షద్, భాస్కర్, ఫరూక్, రేహబెర్ తదితరులు పాల్గొన్నారు.


### టీడీపీ సీనియర్ నేత నీలకంఠ నాయుడుకి అండగా నిలిచిన

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ

**బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**

**ఎంపీ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**చిత్తూరు మే 05సూర్య న్యూస్:** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత, మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపిపి, మాజీ ప్రింటింగ్ ప్రెస్ డైరెక్టర్



నీలకంఠ నాయుడుకి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అండగా నిలిచారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నీలకంఠ నాయుడుకి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 2,76,396 చెక్కును సోమవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలతతో కలిసి అందించి, ఆదుకున్నారు. తెలుగు దేశం పార్టీకి నీలకంఠ నాయుడు అందించిన సేవలు ఎనలేనివని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆయనకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నీలకంఠ నాయుడు కుమారుడు, చిత్తూరు నియోజకవర్గం రూరల్ యూనిట్ ఇన్చార్జ్ శోభన్ బాబు, కోడలు, చిత్తూరు నియోజకవర్గ టీడీపీ కార్యదర్శి బిందు, కుటుంబ సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. దుశ్శాలువాతో సత్కరించారు.

# వైసీపీ హయాంలో యువతను పూర్తిగా నిర్లక్ష్యం

**టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురువ సురేష్**

**గుంతకల్లు మే 05 సూర్య న్యూస్ :** సులభంగా అధిగ నగదును ఆర్జించవచ్చు అంటూ బెట్టింగ్ లోకి దిగడం, లోన్ యాప్స్ ను ఆశ్రయించి మీ భవిష్యత్ ను అంధకారమయం చేసుకోవద్దు. బెట్టింగ్ అనేది ఒక వ్యసనం, చట్ట వ్యతిరేకం. అన్న విషయాన్ని యువత గుర్తుంచుకోవాలి. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో బెట్టింగ్, లోన్ యాప్ లసంస్కృతి పెరిగిపోయింది. వీటిని నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఆపరేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టి గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపడం జరిగింది. బెట్టింగ్ ను కూడా నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలతోగానీ, స్నేహితులు చెప్పే మాటలతో గానీ ఎవరూ బెట్టింగ్ యాప్ లు, లోన్ యాప్ ల జోలికి వెళ్లవద్దు. బెట్టింగ్ యాప్ లను ప్రోత్సహించి వైసీపీ నేతలు జైలుపాలయ్యారన్న



విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు రద్దు చేయడం, ఉద్యోగ నోటిఫికేషన్లు లేకపోవడం, కొత్త పరిశ్రమలు రాకపోవడం, ఉన్నవి తరలి పోవడం వంటి జగన్ ప్రభుత్వ చర్యలతో యువత రోడ్డున పడ్డారు. నిరాశా నిస్పృహలతో బెట్టింగ్, డ్రగ్స్ వంటి వాటికి అలవాటుపడి ఉజ్వలమైన భవిష్యత్ ను అంధకారమయం చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువత సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. గడిచిన 11 నెలల్లో 16,347 పోస్టులతో మెగా డీయస్సీ, 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ, రూ.8.5 లక్షల కోట్ల పెట్టుబడులతో 5 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కురువ సురేష్ తెలియజేశారు.

### విచారణ జరిపి చట్టపరంగా

## న్యాయం చేస్తాం

**అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా**

**కర్నూలు మే 05సూర్య న్యూస్:** పట్టణంలోని కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు



కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 111 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని...** 1) చెత్తబండి ఇప్పిస్తానని చెప్పి రూ. 3 లక్షల 30 వేలు తీసుకొని ధనుంజయ్, జానకీ రాముడులు మోసం చేశారని క్రిష్ణ గిరి మండలం, ఆలం కొండ గ్రామం కు చెందిన బంగారి ఫిర్యాదు చేశారు. 2) రూ. 2 లక్షల విలువ గల కంది పంటను నాశనం చేసి మా కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, లొద్ది పల్లె గ్రామానికి చెందిన మాల మాధమ్మ ఫిర్యాదు చేశారు. 3)10 ఎకరాల ఆస్తి ని ఇద్దరు కొడుకులు పంచుకున్నారని , ఇచ్చిన పెన్షన్ డబ్బులు కూడా తీసుకుంటున్నారని నాకు జీవనాధారం కల్పించాలని ఆస్పరి మండలం, కైరుప్పల గ్రామానికి చెందిన అంగడిశివమ్మ ఫిర్యాదు చేశారు. 4)కర్నూలు, సంతోషనగర్ దగ్గర ఉన్న విజయనగర్ కాలనీలో మార్ట్ గేజ్ చేసిన ఒక ప్రాపర్టీని అమ్ముతామని చెప్పి కొందరు బ్రోకర్లు అడ్వాన్స్ గా డబ్బులు తీసుకొని చాలా మందికి మోసం చేస్తున్నారని కర్నూలు , బాలజీనగర్ కు చెందిన రహిమాన్ ఫిర్యాదు చేశారు. 5) నేను ఇన్ స్టా గ్రాంలో స్టాక్ మార్కెట్ గురించి ఒక ప్రకటన చూశాను. వాట్సాప్ గ్రూప్ లో లింకు ఇచ్చారు. ఇద్దరు వ్యక్తులు నాతో చాట్ చేసి ఒక యాప్ ఇచ్చి అకౌంట్ నంబర్ ఇచ్చి పెట్టిన పెట్టుబడికి లాభాలు చూపిస్తూ ఆ డబ్బులు ఇవ్వాలంటే ఇన్ కమ్ ట్యాక్స్ శాఖ ధృవీకరించడానికి పంపాలని చెప్పి మొత్తంగా రూ.5 లక్షలుసైబర్ మోసానికి గురి చేశారని కర్నూలుకు చెందిన సునీత ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భం గా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సీఐలు శ్రీనివాస నాయక్, ఇబ్రహీం పాల్గొన్నారు.

### బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనం కోసం

## గోతులు తవ్వారు, పూడ్చటం మరిచారు

**చౌడేపల్లి మే 05 సూర్య న్యూస్ :** చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ మంజూరైనదని, దీని కోసం ప్రభుత్వం నుండి యాభై లక్షలు మంజూరైనాయని, దీని



ద్వారా గర్భవతులకు మెరుగైన సేవలు అందుతాయని తెలియ జేశారు. ఐతే సదరు భవనం నిర్మాణం కోసం గోతులు తీశారు. పూడ్చటం మర్చారు, నిర్మాణం ఆపేశారు. ఒక్కొక్క గొయ్యి సుమారు ఒక మట్టులోతు ఉంది. ఏదైనా ప్రమాదం జరిగితే అప్పుడు స్పందిస్తారా అంటూ స్థానికులు అంటున్నారు.

**వైద్యాధికారి వివరణ :-** చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని సదరు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళామని, త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారని, ఆయన తెల్పారు.

### జనసేన పార్టీ సభ్యత్వ కిట్ల

## పంపిణీ కార్యక్రమం

**జగ్గంపేట మే 05 సూర్య న్యూస్:** జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట శివారుణ గల పరిణయ ఫంక్షన్ హాల్లో క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ నుంచి వచ్చిన ఐటి కోఆర్డినేటర్ సాయి, మరో కోఆర్డినేటర్ జనార్ధన్ పర్యవేక్షణలో క్రియాశీలక సభ్యుల సంబంధించి క్రియాశీలక కిట్లను వాలంటీర్లకు అందజేయడం జరిగింది. ఈ సంద ర్భంగా తుమ్మలపల్లి రమేష్ జగ్గంపేట నియోజకవర్గంలో 300 పైగా సభ్యత్వాలు చేసిన 15 మంది క్రియాశీలక వాలంటీర్లను దుస్సాలువ పూలమాల తో ఘనంగా సత్కరించారు.





ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ చేయనటువంటి గొప్ప ఇన్సూరెన్స్ కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ చేస్తున్నారని ఒక పార్టీ కార్యకర్తను తమ సొంత కుటుంబ సభ్యుడిగా భావించి కార్యకర్తకు ఏమైనా అయితే వారి కుటుంబానికి అండగా నిలవడానికి ఈ ఇన్సూరెన్స్ కార్యక్రమం పెట్టారని, గత సంవత్సరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు మన నియోజకవర్గంలో 7000 జరిగితే ఈసారి వాటిని రెట్టింపు చేసి 14000 సభ్యత్వాలు చేసాము అని అన్నారు. ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన 48 గంటలలోపు పార్టీ ఆఫీస్ కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం 4 మండలాల జనసేన క్రియాశీలక వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపన్యాసాలు సరే నిధులు ఏవి?

**నాగేంద్ర రాజు పలివెల**

**జగ్గంపేట/ప్రత్తిపాడు మే 05 సూర్య న్యూస్:** అమరావతి పర్యటనకు విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఊకదంపుడు ఉపన్యాసాలతో సరిపెట్టుకున్నారని, ఆత్మస్తుతి పరనిందలా సాగిందని వైస్సార్సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు నాగేంద్ర రాజు దుయ్యబట్టారు. ఆయన పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. శు క్రవారం అమరావతి పర్యటనకు విచ్చేసిన నరేంద్ర మోదీ



ఉపన్యాసంతో మభ్యపెట్టి మసి పూసి మారేడుకాయ చేసేలా వ్యవహరించారని, రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి, స్టీల్ ప్లాంట్ తదితర అంశాలపై ఎలాంటి ప్రకటనా చేయలేదన్నారు. ఆఖరికి పదేళ్ల కిందట వేసిన శంకుస్థాపన రాయి గురించి కూడా గుర్తు చేసుకోలేకపోయారని తెలిపారు. కనీసం రాజధాని శంకుస్థాపనకు మలిసారి వచ్చిన సందర్భంలో స్పష్టమైన గ్రాంట్ ప్రకటించలేదని, కేవలం ఉపన్యాసం ఇచ్చిపోవడానికి మాత్రమే వచ్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజ నాలు, కావలసిన అభివృద్ధి, నిధులు, ప్రత్యేక హోదా అంశాన్ని లేవనెత్తకుండా రాజుకు భటుల వలె సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఇటువైపు ఒకరు, అటు ఒకరు నిల్చుని షో చేశారని అన్నారు. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి రూ.15000 కోట్ల అప్పులో పది శాతం మాత్రమే కేంద్రం బాధ్యత తీసుకోగా, మిగిలిన 13,500 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వంపైనే భారం పడనుం దని తెలిపారు. ఈ విషయంపై తిరుపతి ఎంపి పార్లమెంటులో లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా పది శాతం మాత్రమే కేంద్రం బాధ్యతగా పేర్కొన్నట్లు స్పష్టంగా ఉందని గుర్తు చేశారు.

# ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్ తో దిగివచ్చిన ప్రభుత్వం

**తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనేల చర్యలు తీసుకుంటాం..ఎమ్మెల్యే హామీ మేరకు విరమించిన ఏపీ ఆర్ సి ఎస్ ఆందోళన**

**జగ్గంపేట మే 05 సూర్య న్యూస్ :** అకాల వర్షాలు వలన తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని, దళారీ వ్యవస్థను అరికట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (%ూ=జూ%) ఆధ్వర్యంలో జగ్గం పేట మండలం కాట్రావులపల్లి లో నిన్న రైతులతో జరిగిన రాస్తారోకో ఆందోళన కార్యక్రమం తెలిసిందే. రెండో రోజు అనగా ఈ రోజు కూడా రైతులు ఏపీ ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇంతలో మంత్రి నాదెండ్ల మనోహర్ , స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ , ప్రభుత్వ యంత్రాంగంతో కాట్రావులపల్లి గ్రామం చేరుకుని , రైతులను సందర్శించారు. ఎమ్మెల్యే గారు ఫోన్ ద్వారా అదే గ్రామంలోని మరొక ప్రాంతంలో ఆందోళన కార్యక్రమానికి నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తో ఫోన్లో చర్చలు జరిపి, రైతు సమస్యలను పరిష్కరిస్తామని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనేలా చర్యలు తీసుకుంటామని, ఆందోళన






విరమించాలని కోరారు. ఎమ్మెల్యే హామీ మేరకు రైతులు ఆందోళన నిర్మించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రైతులు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, వ్యవసాయంపై పెట్టుబడులు పెట్టి, ఆరు కాలం కష్టపడి పండిస్తే మద్దతు ధర లేక నష్టపోతున్నారన్నారు. ఏదో విధంగా ఆయన కాడికి అమ్ముకుందామంటే మరోపక్క అకాల వర్షాలు వలన ధాన్యం తడిసి అమ్ముడు పోక అప్పుల పాలై రైతుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఎమ్మెల్యే గారి హామీ మేరకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు కేవలం సందర్శనకే పరిమితం అవ్వకుండా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరల రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసి రైతులకు అండగా నిలుస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హామీ మేరకు ఆందోళన విరమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, పిడిఎస్యు ( వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్, ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, జాను, సెబాస్టియన్ రైతులు సత్యనారాయణ, వీరస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు నాయకత్వం వహించారు.

## జర్నలిస్టులను రోడ్డున పడేసిన
# టీడీపీ సీనియర్ నేత

**ఎన్టీఆర్ బ్యూరో మే05 సూర్య న్యూస్ :** జిల్లా లో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో జర్నలిస్టులు కలిసి కూర్చొని వార్తలు రాసుకునే అడ్డ లేకుండా చేయడంపట్ల కొండపల్లి, ఇబ్రహీంపట్నం జర్నలిస్ట్ సోదరులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై టీడీపీ సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్యకు పత్రికా ముఖ్ఖంగా తమ బాధను వ్యక్తం చేస్తున్నారు.జర్నలిస్ట్ సోదరులు అంతా ఒకచోట కూర్చుని వార్తలు సేకరించి రాయడం కోసం ఒక నిర్థిష్టమైన స్థలం, నిలువ నీడ లేదు.ఫలితంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. మంత్రులు, అధికారులు ప్రభుత్వం తో మాట్లాడి మాకు నిలువ నీడ,కూర్చొని వార్తలు రాసే చోటు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు." ఇప్పటి వరకు సరైన స్థలం లేక అంతా రింగ్ సెంటర్ లోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ లో ఆశ్రయం తీసుకుంటున్నాము. అక్కడే అందరు కలుసుకొని వార్తలు సేకరించే వారము.. కానీ మీరు ఇటీవల ఆ చెక్ పోస్ట్ నిర్వాహకులకు ఫోన్ చేసి జర్నలిస్టు లను కూర్చో నివ్వవద్దు అని హుకుమ్ జారీ చేశారట.ఫలితంగా మా జర్నలిస్టులను చెక్ పోస్ట్ లో కానీ ఆ పరిసర ప్రాంతాల్లో కానీ రానివ్వడం లేదు.. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఏ పొలిటికల్ కార్యక్రమం అయినా కవర్ చేయడానికి వీలుగా చెక్ పోస్ట్ ప్రాంతం మా జర్నలిస్ట్ లకు అనువుగా ఉంది. కానీ మీరు చెప్పడం వలన మా పరిస్థితి రోడ్డున పడినట్లు అయింది. కావున మీరు దయచేసి రింగ్ సెంటర్ లో ఒక స్థలం కేటాయించి మాకు నిలువ నీడ, గూడు కల్పించాలని కోరుతున్నాము.1983 నుండి అనేక పొలిటికల్ ప్రెస్ మీట్ లు కూడా పోరెస్ట్ చెక్ పోస్ట్ వేదికగా జరిగింది అనేది అందరికి తెలిసిన విషయం. మీరు కూడా అక్కడికి వచ్చి వార్తలు రాయించుకున్న అనే విషయాన్ని మీరు మరిచిపోవడం విస్మయానికి గురిచేస్తుంది. జర్నలిస్టులు పై ఈ తరహాలో విషం చిమ్మడం సీనియర్ నేతగా మీ తగదు.జర్నలిస్టులను అవమానంగా మాట్లాడటం, కించ పరచడం, తూలనాడటం ఆనవాయితీగా మారింది. మీరు మరో అడుగు ముందుకు వేసి బహిరంగంగా జర్నలిస్టులను అవమానించడం మీ విజ్ఞతకె వదిలేస్తున్నాం.మీరు మీ పార్టీ అధికారం లో ఉన్నారు. మీకు మంత్రులు, జిల్లా అధికారులు, పరిచయస్థులు. మీ పేరు ప్రఖ్యాతలు వినియోగించిదయచేసి మీరు మాకు ఒక స్థలం కేటాయించండి అంటూ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి
# శక్తివంచన లేకుండా కృషి చేద్దాం

**రెడ్డిగూడెంలో టీడీపీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక సమావేశం**

**ఎన్టీఆర్ బ్యూరో మే 05 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి అందరం ఐకమత్యంగా శక్తివంచన లేకుండా కృషి చేద్దామని మైలవరం శాసనసభ్యులు




వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలను పురస్కరించుకొని టీడీపీ కుటుంబ సభ్యులతో సోమవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ విభజింపబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రానికి దశ దిశా తెలుగుదేశం పార్టీ అన్నారు.టీడీపీ మహానాడును పురస్కరించుకుని సంస్థాగత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మైలవరం నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథుల (%ఎం౦%) నియామకాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.తెలుగుదేశం పార్టీ కమిటీలలోని స్టేట్ కమిటీ, పార్లమెంట్ కమిటి, అసెంబ్లీ కమిటీ, మండల కమిటీ, గ్రామ కమిటీలో మెంబర్లుగా గానీ పోల్ మేనేజమెంట్ టీం లోని క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలుగా గానీ ఎన్నిక అయ్యేందుకు కుటుంబ సాధికార సారథిగా తప్పనిసరిగా ప్రాతినిధ్యం వహించాలన్నారు.క్రమశిక్షణకు మరో పేరు తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఇప్పటికే సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ చరిత్ర సృష్టించిందన్నారు. సీఎం చంద్రబాబు , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ నాయకత్వంలో టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణం నియామకాల్లో
# ఉద్యోగాలకు ఎంపిక

**విద్యార్థినులు ఆర్థిక స్వతంత్రంతో బతకాలి**

**హిందూపురం మే 05 సూర్య న్యూస్** హెూదాతో సంబంధం లేకుండా, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్



డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు.స్థానిక ఎన్ యస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్( జే కే సి) టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థినులు ఉద్యోగం చేస్తూ ఆర్థిక స్వతంత్రంతో బతికినప్పుడే సమాజంలో విలువ ఉంటుందన్నారు. ఎల్ యం ఎస్ కార్పొరేట్ సర్వీసు ప్రైవేటు లిమిటెడ్ కి చెందిన హెచ్ ఆర్ మేనేజర్ కె. పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "ఐ ఫోన్ తయారీలో టెస్టింగ్ అండ్ క్వాలిటీ అనలిస్టుగా ఎంపికయ్యే విద్యార్థులు హెూసూర్ లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. కేవలం మహిళలకు మాత్రమే ప్రవేశం ఉండే ఈ ఉద్యోగాల్లో మహిళలకు పెద్ద పీట వేస్తామన్నారు. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన 36మంది విజేతలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేషులు, ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, జేకేసి కోఆర్డినేటర్ డా. రవి నాయక్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మభూషణుడికి ఘనంగా పౌర సన్మానం

**హిందూపురం మే 05 సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు, సినీ హీరో నందమూరి బాలకృష్ణ కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సందర్భంగా పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణకు హిందూపురం పట్టణంలోని ఎంజీఎం పాఠశాల మైదానంలో ఘనంగా పౌర సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు.రహమత్పురం సర్కిల్ నుంచి సభా వేదిక వరకు నందమూరి బాలకృష్ణ తన సతీమణి వసుంధర దేవి లు గుర్రపు బండిలో ఊరేగింపుగా సభా ప్రాంగణానికి చేరుకొన్నారు. ఈ సందర్భంగా పుర ప్రజలు బాలయ్య దంపతులకు పూల వర్షాన్ని కురిపించారు. సభ ప్రాంగణానికి వచ్చిన బాలయ్యకు మంత్రి సవితమ్మతో పాటు ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, ప్రముఖులు సన్మానించారు. అనంతరం మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం ఎంపీ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత లు బాలయ్యను రాజకీయంగా, సినిమా రంగానికి హిందూపురం మ్మెల్యేగా చేసిన సేవలను కొనియాడారు. హిందూపురం నియోజకవర్గాన్ని నందమూరి నియోజకవర్గంగా తీర్చిదిద్ది, నందమూరి పురంగ మార్చిన ఘనత బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నప్పటికీ నిత్యం నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచన చేసే గొప్ప వ్యక్తి బాలకృష్ణ అన్నారు. సినీరంగంలో, రాజకీయ రంగంలో తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలను నందమూరి బాలకృష్ణ చేపట్టారన్నారు. అటు సినీ రంగంలో... ఇటు రాజకీయ రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ తన తల్లి పేరుతో స్థాపించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆసుపత్రి చైర్మన్ గా ఉంటూ ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారన్నారు . మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బాలకృష్ణ సీనియర్ డైలాగులతో అదరగొట్టారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పద్మభూషణ్ అవార్డు బాలయ్యకు రావడం చాలా గర్వంగా






ఉందన్నారు. ఇది కేవలం బాలయ్య కు వచ్చిన అవార్డు కాదని ప్రతి ఆంధ్రుడికి దక్కిన గౌరవం అన్నారు. బాలయ్య ఒక శక్తి కాదు ఒక వ్యవస్థ అన్నారు. ఎవరైనా ఒక రంగంలో రాణించాలంటే చాలా కష్టం. అలాంటిది బాలకృష్ణ అటు సినీ రంగంలో, ఇటు రాజకీయ రంగంతో పాటు సేవారంగంలో సైతం రాణిస్తున్నారని కొనియాడారు. బాలకృష్ణ 1974 నుంచి ఇప్పటి వరకు 51 ఒక్క సంవత్సరాల సినీ రంగంలో సాంఘిక, జానపద, పౌరాణిక ఇలా అన్ని రంగాల్లో విలక్షణ నటుడిగా నటించడంతోనే బాలకృష్ణ పద్మభూషణుడు అయ్యాడన్నారు. అనంతరం వేలాదిమంది అభిమానుల నడుమ పద్మభూషణుడు నందమూరి బాలకృష్ణ దంపతులకు హిందూపురం పట్టణం తరపున సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ రావిళ్ళ లక్ష్మి గ్రీన్ పార్క్ నాగరాజు దంపతులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అనిల్ కుమార్ దంపతులు, హిందూపురం మున్సిపల్ కౌన్సిలర్లు, అభిమానుల సంఘం నాయకులు, టిడిపి నాయకులు, తెలుగు యువత నాయకులు, జనసేన, బిజెపి నాయకులు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర ,వీరయ్య ,బాలాజీ హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి రమేష్ కుమార్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవీనహళ్లి ఆనంద్, హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వత్ నారాయణరెడ్డి ,9వ వార్డ్ కౌన్సిలర్ దుర్గా మంజుల, బిసి సెల్ నాయకులు దుర్గా నవీన్, నాలుగవ వార్డు ఇన్చార్జ్ అశోక్ కుమార్ ,పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వేలాదిమంది అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు

## నేడు పూర్వ విద్యార్థుల
# ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

**హాజరుకానున్న గురువులు, 1998-2003 బ్యాచ్ విద్యార్థులు**

**తుగ్గలి మే 05సూర్య న్యూస్:** మండల కేంద్రమైన తుగ్గలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మంగళవారం రోజున 1998–2003 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల




ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విద్యను బోధించిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు పూర్వపు విద్యార్థులు తెలియజేశారు.అదేవిధంగా ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి చిన్ననాటి మిత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా హాజరవుతారని పూర్వపు విద్యార్థులు తెలియజేశారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని,కార్యక్రమానికి చిన్ననాటి మిత్రులందరికీ హాజరై ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 1998–2003 బ్యాచ్ పదవ తరగతి పూర్వపు విద్యార్థులు తెలియజేశారు

## మహానందిలో పల్లకి సేవ

**మహానంది మే 05 సూర్య న్యూస్** ప్రముఖ పుణ్యక్షేత్రమై మహానంది పుణ్యక్షేత్రంలో సోమవారం రాత్రి వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు.ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవమూర్తులను వేదపండితులు,



అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై ఆశీనులు గావించారు.అనంతరం ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ ఆలయ ప్రాకారంలో వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, దేవస్థానం అధికారులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన
# పెంచుకోవాలి

**కార్మిక శాఖ అధికారులు శేఖర్ బాబు రమణారెడ్డి**

**హిందూపురం మే 05 సూర్య న్యూస్** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సమాజంలోని అన్ని వర్గాలు సహకరించాలని స్థానిక కార్మిక శాఖ అధికారులు శేఖర్ బాబు, రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక లోక్ అదాలత్ ఆధ్వర్యంలో మార్గదర్శి విద్యానికేతన్ లో జరుగుతున్న ఉచిత వేసవి బడిలో కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ అనేది



పిల్లలను బలవంతంగా లేదా నిర్లక్ష్యంతో పనిచేసేలా చేసే ఒక తీవ్రమైన సమస్య అని, దీని వల్ల పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి చాలా నష్టం కలుగుతుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చట్టాలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మార్పులు అవసరం ఉందన్నారు. పిల్లలు పనిచేయడం ద్వారా వారి విద్య, ఆరోగ్యం, భద్రతకు ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో పథకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఆయా పథకాలను కార్మికులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. అదే విధంగా కార్మికులు పనిచేసే ప్రాంతాల్లో అభద్రతాభావం, పని ఒత్తిడి, మానసిక, శారీరక వేధింపులు ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ప్రస్తుతం కార్మికులకు అనేక చట్టాలు అమలులో ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకొని ముందుకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉచిత వేసవి బడుల నిర్వాహకులు మాళప్ప, సాయి కళ, పారా లీగల్ వాలంటీర్లు గోపాలకృష్ణ, శశి కుమార్,చంద్ర కాంత్,డ్రాయింగ్ మాస్టర్ శ్రీశైలం, ఉపాధ్యాయులు కుమారి, మమత, శిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను సకాలంలో పంపాలి :లైబ్రరీయన్ నిరూప

**విడవలూరు మే 05 సూర్య న్యూస్:** పిల్లలను తల్లిదండ్రులు సకాలంలో లైబ్రరీకి పంపాలని లైబ్రరీయన్ నిరూప కోరారు. ఆమె సోమవారం నాడు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించడం జరిగింది. సందర్భంగా పిల్లలకు పుస్తక పఠనం, లైబ్రరీ విశిష్టత గురించి తెలిపారు.



## అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరినీ...
# ప్రభుత్వం ఆదుకుంటుంది

**రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట మే05సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కాట్రావులపల్లి గ్రామంలో అకాల వర్షాలకు కల్లల్లో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో జగ్గంపేట మండలంలో అపార నష్టం కలిగిన ప్రాంతాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూతో కలిసి పర్యటిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా దళారులు వద్ద తక్కువ రేటుకే ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మీ వద్ద ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 250 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరారని అవసరం అయితే 350 మెట్రిక్ టన్నులు



కొనుగోలు చేస్తామని మంత్రి అన్నారు. రెండు రోజులపాటు ఆగితే మీకు కనీస మద్దతు ధాన్యాన్ని కల్పించి కొనుగోలు చేస్తామని సంచులు కూడా అవసరమైన మేర అందిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు దారుణంగా విమర్శలు చేస్తున్నాయని గత ప్రభుత్వం కన్నా ఈ సంవత్సరం 11 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 11,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేమని అన్నారు. తడిసిన ధాన్యంపై సాయంత్రం నాలుగు గంటలకు ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్ష ఏర్పాటు చేసి దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలను ఆకాశానికి

# ఎత్తేయడం కాదు...!

### వారి కష్టాలు పట్టించుకోండి...వారి బాధలను ఆలకించండి

### మరమత్తులకు గురైన పుష్క్యాట్‌లు..పట్టించుకోని అధికారులు

### చెత్త సేకరణే ఇక్కడ పెద్ద సమస్య

**చిలకలూరిపేట మే 05సూర్య న్యూస్:** అందరూ వీరిని పొగిడేవారే. వీరు చేస్తున్న పనిని ప్రశంసిస్తూ ఆకాశానికి ఎత్తేవారే. కాని వారి కష్టాల గురించి ఎవరికీ సానుభూతి ఉండదు. వారి పరిస్థితులను మెరుగు పరుద్దామన్నా ఆలోచన ఉండదు. వ్యాధులొస్తే వైద్యులు రక్షిస్తారు. అసలు రోగాలు వ్యాప్తి చెందకుండా సమాజాన్ని కాపాడే ప్రయత్నం చేసేవారిలో పారిశుధ్య కార్మికులు ముందువరుసలో నిలుస్తారు. ప్రజారోగ్యంలో కీలక పాత్ర పోషించే పారిశుధ్య కార్మికుల కష్టాలపై కనీస శ్రద్ధ చూపడంలేదు. వేరు వేరు అడంబరాలకు ప్రజా ధనాన్ని లక్షలు వెచ్చించే అధికారులు పారిశుధ్య కార్మికులు అనునిత్యం పనిచేసే పుష్క్యాట్లు గత రెండు సంవత్సరాల కాలం నుంచి పుష్క్యాట్లు మరమత్తులకు గురయ్యాయని,కొత్తవి కొనుగోలు చేయాలని మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు అప్పట్లో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అదిగో.. కొనుగోలు చేస్తున్నాం.. ఇదిగో కొనుగోలు చేస్తున్నాం.. అంటూ ఇలాగే నెట్టుకువచ్చారు.



**పెరిగిన పని ఒత్తిడి:-** చిలకలూరిపేట పట్టణంలో జనభా పెరిగింది. పట్టణం వేగంగా విస్తరించింది. కొత్త కొత్త నిర్మాణలు వెలిశాయి. రోజుకు 34 వార్డుల పరిధిలోనే తీసుకుంటే సుమారు 35 టన్నుల చెత్త వెలువడుతుంది.అయినా 20 ఏళ్ల కిందట ఉన్నంతమంది కార్మికులే ఇప్పటికీ పని చేస్తున్నారు.ఒక్కో వీధిలో కాల్వలను శుభ్రం చేయడానికి ఇద్దరు, వ్యర్థాలను ఎత్తడానికి ఇద్దరు, ఊడ్చడానికి ఇద్దరు చొప్పున ఆరుగురు, వార్డులోని మూడు వీధులకు కలిపి 18 మంది అవసరం అవుతారు. అయితే ఇప్పుడు ముగ్గరు నలుగురుకు మించి కేటాయించడం లేదు. ప్రతి 10 వేల మంది జనాభాకు 28 పారిశుధ్య కార్మికులు ఉండాలన్నది నిబంధన. కానీ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే అరకొర సిబ్బంది.. వారూ ప్రైవేటు కూలీలే కావడం గమనార్హం. పట్టణంలో 700 మంది పారిశుధ్య కార్మికులుఅవసరమవుతారనేది అంచనా కాగా ప్రస్తుతం 305 మంది ఉన్నారు.వీరిలో 38 మందే శాశ్వత కార్మికులు.. ఇంతటి తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్న కార్మికులకు చెత్త సేకరించి,వాటిని తరలించే పుష్క్యాట్‌లు సక్రమంగా లేకపోవడం విశేషం.

**క్షేత్రస్థాయిలో కార్మికుల కష్టాలను పరిశీలించండి:-** అధికారులు,క్షేత్రస్థాయిలో వెళ్లి కార్మికులు అనుభవిస్తున్న కష్టాలను పరిశీలిస్తే వారి బాధలు అర్థమవుతాయి. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను మరమత్తులకు గురై కదలనని, మొరాయిస్తున్న పుష్క్యాట్‌లతో తోసుకుంటూ వెళ్లడం ఎంతటి కష్టతరము,ఎంత ఇబ్బందో పాలకులు దృష్టి సారించాలి. తప్పని సరి పరిస్థితుల్లో వాటిని మేస్త్రులు, కార్మికులు సొంత నిధులు వెచ్చించి మరమత్తులు చేసుకోవడం అదనపు భారంగా మారుతుంది. మరోవైపు కార్మికులకు రక్షణ పరికరాలైన మాస్కులు, గ్లౌజులు, కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫాం వంటివి ఎప్పుడు ఇస్తారో.. ఎవరికి తెలియని బ్రహ్మ రహస్యం. మరోవైపు పుష్క్యాట్‌లలో ఉండే డస్ట్ బిన్‌లు లేకపోవడంతో చెత్త నిల్వ చేసే కేంద్రాల్లో వేసినప్పుడు ట్రాక్టర్ వచ్చి చెత్త సేకరించే వరకు వ్యర్థాలు చుట్టు పక్కల పరిసరాల్లో పోగవడం వివాదాలకు దారి తీస్తుంది.ఇప్పటికైనా అధికారులు, పాలకులు పారిశుధ్య కార్మికుల కష్టాలపై దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

**కమిషనర్ పి శ్రీహరిబాబు వివరణ:-** దీనిపై మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు వివరణ కోరగా మూడుసార్లు టెండర్లు పిలవడం జరిగిందని ఎవరూ రాలేదని, మరోసారి టెండర్ పిలుస్తామని తెలిపారు.

### డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా

## కలిసిన తోట రామకృష్ణ

**తాళ్ళపూడి మే05 సూర్య న్యూస్ :** రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను వైయస్సార్ సీపీ ప్రచార కమిటీ జిల్లా మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు కొవ్వూరు నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కాసేపు ముచ్చటించారు కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ న్యూరాలజీ వార్డులో చికిత్స పొందుతున్న పెద్దేవం గ్రామం 5 వ వార్డుకి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త బొర్రా సూరిబాబుకు మెరుగైన వైద్యం అందించాలని కోరుతూ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కాకినాడ జిజిహెచ్ అధికారులను కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి ని కలిసిన వారిలో వైఎస్ఆర్సిపి పార్టీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ మాజీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, ప్రెసిడెంట్ తిరిగి పల్లి వెంకటరావు, వైఎస్ఆర్సిపి నాయకులు నల్లాకుల వేణుగోపాలకృష్ణ, కోడి గంగారావు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షులు నామ ప్రకాశం తదితరులు ఉన్నారు.



### ఆఖిరి ఫోటో కవితకు ప్రశంస పొందిన జోడాల


**తాళ్ళపూడి మే 05 సూర్యన్యూస్ :** సాహిత్య గోదావరి వార్షిక విభిన్న కవితల సంకలన పుస్తక ఆవిష్కరణ వేడుక రాజమండ్రి లోని ఎన్.జి. ఓ కార్యాలయం లో జరిగినది. ఈ




కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జోడాల వెంకట్ మాట్లాడుతూ కవి తన జ్ఞానాన్ని సమాజ హితంగా వాడాలి అని సమస్యల పై తమ వాణి వినిపించాలి అని అన్నారు అధ్యక్షులు ర్యాలీ శ్రీనువాస్ మాట్లాడుతూ కవి కదిలించే భాష ను వాడాలి అని అన్నారు.జోడాల వెంకట్ రాసిన ఆఖరిఫోటో కవిత ప్రశంసనీయం అన్నారు. కాశ్మీర్ ఘటన పై రాసిన ఆఖరిఫోటో కవిత వారంతపు కవితలలో విజేత గా నిలిసింది రాసిన జోడాల వెంకట్ ను శాలువ, జ్ఞాపిక, సర్టిఫికెట్ తో సాహితీ గోదారి సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమం లో రాజా, ముష్టి కామేశ్వర రావు, దొర్భల ,మూర్తి, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అసంబద్ధ విధానాలపై ఏపీటీఎఫ్ పోరుబాట

**హిందూపురం మే 05 సూర్య న్యూస్:** ఏపీటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పాత తాలూకా కేంద్రాల వద్ద సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో భాగంగా ఏ పి టి ఎఫ్ జోనల్ కార్యదర్శి అంజనమూర్తి ఆధ్వర్యంలో హిందూపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు..ఏపీటిఎఫ్ జోనల్ కార్యదర్శి అంజనమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడిందన్నారు. ప్రభుత్వ బడులు సహజ మరణం చెందేలా ప్రభుత్వాలు ప్రణాళిక రచిస్తున్నాయి గత ప్రభుత్వం జీవో నెంబర్ 117 పేరు మీదుగా గ్రామీణ విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేస్తే ప్రస్తుత ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తామనే అజెండాతో ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా చేసుకుని గెలుపొంది నేడు దీని రద్దు పేరు మీదుగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించే విధానం కానీ, విద్యారంగాన్ని సరి చేయకపోగా ఏమాత్రం శాస్త్రీయత హేతుబద్ధత లేనటువంటి అసంబద్ధమైన, అశాస్త్రీయమైన విద్యారంగాన్ని మరింత అతలాకుతలం చేసి పాఠశాల స్వరూపాలని రూపుమాపేందుకు కంకణం కట్టుకుందని తెలియజేసారు. పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ గురురాజారావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన చర్చలకు, తీసుకున్న చర్యలకు నక్కకు నాగలోకానికి తేడా లేదని ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపిన మేరకు 5౦5౦2 విధానాన్ని కొనసాగించాలి లేదంటే మార్పు జరిగేంత వరకూ నిరసన, ధర్నా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.రవి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా విధానాలు మారడం లేదన్నారు.. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ. 12వ పిఆర్సిని జూలై 2023 నుండి అమలు చేయాలని ఆలస్యమైన పరిస్థితులలో 30 శాతం మధ్యంతర భృతిని విడుదల చేయాలని బకాయి పడ్డ మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని సమాంతర బోధన మాధ్యమాన్ని పునరుద్ధరించాలని ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని పాఠశాల పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 9వ తేదీన ధర్నా కార్యక్రమం 14వ తేదీన రాష్ట్ర రాజధాని యందు ధర్నా కార్యక్రమం దశలవారీగా కొనసాగిస్తామని తెలిపారు. పై డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని సూపరెంటెంట్ శ్రీనివాసరెడ్డి కి ఇవ్వడం జరిగింది... ఈ ధర్నా కార్యక్రమానికి ఏపీటిఎఫ్ జోనల్ కార్యదర్శి అంజనమూర్తి, జిల్లా కార్యదర్శి రవి శేఖర్, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ గురురాజారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ నారాయణ స్వామి, హిందూపురం, పరిగి,లేపాక్షి మండలాల అధ్యక్షప్రధాన కార్యదర్శులు, కృష్ణనాయక్, రామలింగ, ఫణికుమార్ మరియు సీనియర్ నాయకులు ప్రభాకర్, ఇస్మాయిల్,రమేష్, వెంకట రామణప్ప, ముద్దనాగప్ప, ఆదినారాయణ, ఉపాధ్యాయులు మహేష్, మోహన్ కుమార్ ,ఆంజనేయులు, షఫీఉల్లా,రామరెడ్డి, నరసింహ మూర్తి, వెంకటేష్ నాయక్, భాస్కర్,విజయ లక్ష్మి, గంగాధర్, మల్లికార్జున తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






### లోడింగ్ మరియు అన్లోడింగ్ టెండర్ స్టోర్

## సొసైటీ హమాలీలకే ఇవ్వాలి

**ఏపీ స్టేట్ బ్యూరో మే 05 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయం నందు స్టోర్ హమాలీలుగా 14 సం ల తక్కువ వేతనాలు నిత్యం ప్రమాదంతో కూడుకున్న పనులు, ట్రాన్స్ ఫార్మర్లు లోడింగ్ మరియు అన్లోడింగ్ మేము ఇప్పటి వరకు ఎటువంటి సమస్య లేకుండా కష్టపడి పనిచేసుకుంటున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్టోర్ హమాలీలు, సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. అన్ని జిల్లాల్లో వారికే టెండర్ల ద్వారా కార్మికులకు, సొసైటీలకు పనులు అప్పగిస్తున్నారు. 2024 సం లో మన జిల్లాలో కొందరు బయట కాంట్రాక్టర్లు లోడింగ్ మరియు అన్లోడింగ్ కు సంబంధించిన షెడ్యూల్ను ఎస్.ఎస్.ఆర్. రేట్ల కంటే తక్కువ లేస్ టెండర్ వేయడం వలన గతంలో వస్తున్న ఆదాయం కంటే తక్కువ వేతనం తీసుకోవడం జరిగింది. దీనివలన మా కుటుంబాలకు ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా వుంది. బయట కాంట్రాక్టర్లు 18,000/రూ లు వేతనం ఇస్తూ దానిలోనే ఇ.పి.ఎఫ్. మరియు ఇ.ఎస్.ఐ. కట్టేసి ఇస్తున్నారు. దీనివలన హమాలీలు చాలా నష్టపోతున్నారు.ప్రస్తుతము అలా కాకుండా కార్మికులు ఏర్పాటు చేసుకున్న సొసైటీలకే పనులు అప్పగించాలని తమరిని వినయపూర్వకముగా కోరుతున్నాము. లేనిపక్షంలో మేము ఈ నెల 5వ తేది అనగా 05.05.2025వ తేదీనుండి లోడింగ్ మరియు అన్లోడింగ్ పనులు నిలిపివేయాలని కార్మికులందరము కలిసి నిర్ణయము తీసుకున్నామనీ అన్నారు. మీరు పెద్ద మనసుతో అర్థం చేసుకొని మా 20 కుటుంబాలను రోడ్డున పడకుండా ఆదుకోవాలని కొనియాడారు.





## పథకం ప్రకారం దళితవాడలో పాఠశాల మూసివేత

### మెమో ఎంఈఓ, హెచ్ఎం ల కుట్ర..!

### కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ లో వినతి పత్రం అందజేసిన ఎస్సీ నాయకులు

**కాకినాడ మే 05 సూర్య న్యూస్ :** ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన గ్రామానికొక మోడల్ స్కూల్స్ ప్రక్రియలో భాగంగా ముందుగా తీర్మానం చేసిన ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను, మోడల్ స్కూలుగా ఎంపికైన ఎస్సీ కాలనీ స్కూలును పథకం ప్రకారం స్థానిక బీసీ కాలనీకి స్కూలును ఎంఈఓ , హెచ్ఎం ఇద్దరు తరలించారు. తక్కువ పిల్లలున్నా బీసీ స్కూలులో ఎక్కువ పిల్లలున్నా మా %ంష% స్కూలును విలీనం చేసి మా %ంష% కాలనీ పిల్లలకు విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నారు. ఎవరికీ తెలియజేయకుండా, విషయం మీద విశ్లేషణ జరుపకుండా %ావీజ%, తల్లితండ్రులు సమావేశం ఏర్పాటు చెయ్యకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని, దొంగ సంతకాలు తీసుకున్న ఎం ఈ ఓ , హెచ్ఎం అన్ని సదుపాయాలు,మూడు భవనములు,ఆటలు ప్రాంగణం, కాంపౌండ్ వాల్ ఉన్న ఎస్సీ కాలనీ స్కూలును నిర్వీర్యం చేసి ఏ సదుపాయాలు లేని బీసీ కాలనీ స్కూలును మోడల్ స్కూలుగా చెయ్యడం అన్యాయం.కేవలం దళితులు అనే వివక్ష కారణంగా బీసీ కాలనీ పిల్లల తల్లితండ్రులు మా %ంష% స్కూలుకు పంపడానికి నిరకరిస్తున్నారు.బీసీ కాలనీ స్కూల్ కి దగ్గరలో ఉన్న రైస్ ఫ్యాక్టరీ నుండి వచ్చే పొగ, దుమ్ము ధూలి కాలుష్యం పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కావున వాస్తవాలను పరిశీలించి,దర్యాప్తు చేసి మా ఎస్సీ కాలనీ పిల్లలకు న్యాయం చేస్తారని మా స్కూలును తరలిపోకుండా చేస్తారని ఆశిస్తూన్నాము.రమేష్, బత్తిన రమేష్, కండెల్లి సురేష్ పాల్గొన్నారు.




### త్రాగునీరు అందించే విషయంలో ప్రజల్లో ఏర్పడిన అపోహలు

## అధికారులు, పాలకులు తొలగించాలి


### చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ విజ్ఞప్తి

**చిలకలూరిపేటమే 05 సూర్య న్యూస్:** పట్టణంలో త్రాగునీటిని అందించే ప్రక్రియలో ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ త్రాగునీరు అందించాలని, ఏ మతానికి చెందిన ప్రార్థనా మందిరానికైనా ఏ స్వచ్ఛంద సంస్థ కైనా అవసరమైన మోతాదులో త్రాగునీటిని సరఫరా చేయాలని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ మున్సిపల్ పాలకులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో కొన్ని ప్రార్థన మందిరాలకు నీటి సరఫరా చేయవద్దని అధికారులు ఆదేశించినట్లు వస్తున్న వార్తలకు సంబంధించి మున్సిపల్ అధికారులు, పాలకులు వెంటనే వివరణ ఇవ్వాలని ప్రజలలో ఎలాంటి అపోహలు తలెత్తకుండా చూడవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులు చేపట్టాలని రాధాకృష్ణ సూచించారు. చిలకలూరిపేట పట్టణానికి త్రాగునీరు అందించిన ఘనత ఏఎంజి సంస్థ డైరెక్టర్ డాక్టర్ సురల జాన్ డేవిడ్, జర్మనీ దేశస్థుడు అయిన హెచ్. హెచ్. డైక్ మెన్ శాసనసభ మాజీ సభ్యులు సోమేపల్లి సాంబయ్య గార్ల దని, ఆనాడు చిలకలూరిపేట పట్టణంలోని అన్ని ప్రాంతాలు , బలహీన వర్గాల కాలనీల ప్రజలకు త్రాగునీరు అందించాలనే మహదాశయంతో చేసిన సహాయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఇంటికి సక్రమంగా త్రాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో త్రాగునీరు వృధా కాకుండా ఒక ప్రణాళిక సిద్ధం చేసి తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం కూడా ఉందని మున్సిపల్ అధికారులను కోరారు. త్రాగునీరు వృధా కాకుండా చూసే విషయంలో పట్టణ ప్రజలు అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు త్రాగునీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రజలకు సూచనలు సలహాలు ఇస్తూ చైతన్య పరచవలసిన బాధ్యత అధికారుల మీదనే ఉందన్నారు . ఈ సంవత్సరం వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున నీరు పెద్ద మొత్తంలో ఆవిరి అయ్యే అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు నీరు వృధా కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా పట్టణంలో ఉన్న అన్ని బావులను శుభ్రపరచి గృహ అవసరాలకు ఉపయోగించుకునే విధంగా సిద్ధం చేయాలన్నారు . ప్రార్థనా మందిరాలకు నీటి సరఫరా నిలిపి వేయమని ఆదేశించారనే వార్త నిజం కానప్పుడు ఖండించాలని వారి మనసుల్లో ఉన్న అపోహను పోగొట్టాలని అధికారులను కోరారు. చిలకలూరిపేట ను సమస్యల రహిత పట్టణం గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ప్రజావసరాల మేరకు త్రాగునీరు సరఫరా జరుగుతుందని మున్సిపల్ పాలకులు , అధికారులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని రాధాకృష్ణ సూచించారు.



### పార్కులో జనాన్నుంచి తాళం వేసిన పార్కు వాచ్ మెన్

**జగ్గయ్యపేట మే05 సూర్య న్యూస్ :** పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని పార్కులోకి వేసవిలో సేదదీరడానికి పట్టణ ప్రజలు వస్తుంటారు.వేసవి సెలవులు కావడంతో పిల్లలు కూడా వినోదం కోసం వస్తుంటారు.ఆదివారం సాయంత్రం పార్కు మూసివేసే సమయానికి అందరూ బయటకు వెళ్ళడానికి బస్టాండ్ వైపు ఉన్న గేట్ వద్దకు చేరుకున్నారు.అయితే అప్పటికే తప్ప తాగి ఉన్న స్థితిలో ఉన్న వాచ్ మన్ కొండా గేట్ కు తాళం వేసాడు.తాళం తీయనని మొండికేశాడు. నా ఇష్టం అంటూ అక్కడున్న వారితో ఇష్టానుసారంగా మాట్లాడాడు.దీంతో చేసేది లేక అందరూ తూర్పు గేట్ నుండి బయటకు వచ్చారు.ఈ విషయాన్ని సోమవారం మున్సిపల్ కమీషనర్ రామ్మోహన్ రావు దృష్టికి బాధితులు తీసుక వెళ్లారు.తగిన చర్యలు తీసుకుంటానని కమీషనర్ స్పందించారు.



# ఎట్టకేలకు స్మశాన వాటిక సర్వే చేసిన అధికారులు

**చౌడేపల్లి మే05 సూర్య న్యూస్:** మండలం లోని పెద్ద యల్లకుంట్ల గ్రామపంచాయతీ చిప్పిలివారిపల్లి లో సర్వే నెంబర్ 248/3 పైకి 0.66 సెంట్ల భూమిని చచప్పిలి వారిపల్లి యస్సి కాలనీ కి చెందిన వారు గత మూడునాలుగు తరాలు గా తమతాత ముత్తాతలను అక్కడే ఖననం చేస్తుండేవారు.ఐతే ప్రస్తుతం సదరు భూమి పట్టా భూమి అని,సదరు భూమికి హక్కుదారులైన శమంతక మనెమ్మ ఆమమకుమారులు నాగిల్ల జనార్ధన్ శెట్టి అనువారి నుండి చిప్పిలి వెంకట్రమణ ,అతని కుమారుడు పెద్ద రెడ్డెప్ప అనువారు 2022 లో కొనుగోలు చేశరు.ఐతే అదే గ్రామానికి చెందిన వారు అక్కడయస్సి స్మశానం ఉందని కూడా సదరు భూమిని కొనుగోలు చేశారు అంటే కావాలనే చేశారని తెలుస్తుంది.గత రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రే పెద్ద రెడ్డెప్ప ట్రాక్టర్ సహాయం తో సమాధులను దున్నివేశాడు.ఈ విషయమై యస్సి కాలనీ వాసులు స్థానిక తాహాశిల్దార్ కు.చౌడేపల్లి పోలీస్టేషన్ లో పిర్యాదు చేశారు.అంతే కాకుండా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేధిక లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం తో మండల సర్వేయర్.గ్రామరెవిన్యూ అధికారి.గ్రామ సర్వేయర్ కలసి సదరు వివాద స్మశాన వాటికను సర్వే చేసి,గ్రామస్తులను విచారణ చేశారు.గ్రామస్తులు కూడా గత మూడు నాలుగు తరాలుగా ఇక్కడ యస్సిలు స్మశానం ఉండటం వాస్తవమే అని తెలియజేశారు.అధికారులు సదరు నివేధికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని చెప్పారు.ఐతే గ్రామస్తులు అందరూ కలసి మెలసి ఉన్నవాళ్ళ మద్య కావాలనే నాగిల్ల జనార్ధన్ శెట్టి విద్వంసాలు రెచ్చగొట్టడానికి సదరు స్మశాననాన్ని అమ్మాడని,చిప్పిలి పెద్ద రెడ్డెప్ప కు కూడా ఇక్కడ స్మశానం ఉన్నమాట తెలుసని,తెలిసి కూడా సదరు స్మశానాన్ని వదిలి మిగతాది కొనుగోలు చేసి ఉంటే బాగుండని గ్రామస్తులు వాపోయారు.ఇకనైనా పెద్ద రెడ్డెప్ప స్మశానాన్ని వదిలి మిగతాది సాగుచేసుకోవాలని గ్రామస్తులు అన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### దోనుముక్కల రోడ్డు కాలనీ వాసులకు హిందువులు ముస్లింలు, క్రైస్తవులు

# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

**ఏవో నాగభూషణం కి వినతి పత్రం అందచేసిన బిజెపి నాయకులు**

**గుంతకల్లు మే 05 సూర్య న్యూస్ :** గుంతకల్లు జనాభా గణనీయంగా పెరిగినది. దోనీముక్కల రోడ్డు కాలనీలో ఎవరైనా చనిపోతే వారు ఎక్కడ ఖననం చేయాలో దిక్కు




తెలియని పరిస్థితిలో ఉన్నారు.వారు స్మశాన వాటికకు రావాలంటే దాదాపు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో గల పాత గుంతకల్లు స్మశాన వాటికకు రావాలి. అక్కడ ఉన్న స్థలము దాదాపు సమాధులతో నిండిపోయి ఉన్నది. ఖననం చేసిన.దానిలోనే మళ్లీ మళ్లీ చేసే పరిస్థితి ఉన్నది.ఎక్కడ జరిగే కార్యక్రమం అక్కడే జరిగే విధంగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించి పట్టణ అభివృద్ధినీ దృష్టిలో ఉంచుకొని దోనీముక్కల రోడ్డు కాలనీ వాసులకు అన్ని మతాల వారికి స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి. స్మశాన వాటికకు స్థలము కేటాయించగలరని గుంతకల్లు బిజెపి నాయకులు ఆర్డిఓ లేనందున అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాత గుంతకల్ పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం సూర్యనారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు వెంకటేశ్వర్లు, సతీష్ చౌదరి, పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

### మిగులు ధాన్యం రైతుల వద్ద నుండి వెంటనే

# కొనుగోలు చేయాలి

**నాదెండ్ల మనోహర్ వినతిపత్రం అందజేసి ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**అకాల వర్షాలతో 28 గ్రామాలు రైతుల ధాన్యం కొనుగోలు**





**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 06సూర్య న్యూస్:** నియోజకవర్గంలో గల రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల పరిధి గ్రామాల్లో ధాన్యం పండించిన రైతుల వద్ద నుండి ఇప్పటికే ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేసిందని, అలానే ఇంకా మిగులు ధాన్యం రైతుల వద్ద నుండి వెంటనే కొనుగోలు చేయాలని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖమాత్యులు నాదెండ్ల మనోహర్ గారిని కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిసి, వినతిపత్రం అందజేసి రైతులు వద్దనున్న మిగులు ధాన్యం వెంటనే కొనుగోలు చేసి, అకాల వర్షాలతో ఆందోళన చెందుతున్న రైతులకు భరోసా కల్పించాలని అభ్యర్థించడం జరిగింది. దానికి వెంటనే స్పందించిన గౌరవ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ గారు రాష్ట్రంలో వరి పండించిన రైతు వద్ద నుండి ప్రతి గింజ, ఆఖరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని/ కొనుగోలు చేసి వాళ్లకు పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని/తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని భరోసా ఇవ్వడం జరిగింది.

### జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల

# పరిష్కార వేదిక కు 74 పిటీషన్లు

**అనంతపురం మే 05సూర్య న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన PGRS ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండీ 74 పిటీషన్లు



వచ్చాయి.జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS ఆదేశాలతో అదనపు ఎస్పీ డి.వి.రమణ మూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీ పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

### ప్రపంచంలో అత్యంత

# శక్తివంతమైన దేశం భారతదేశం

**అత్యంత శక్తివంతమైన మతం హిందూమతం**

**రాయదుర్గం మే 05 సూర్య న్యూస్** అత్యంత శక్తివంతమైన మతం హిందూమతం. అత్యంత పురాతనమైన ధర్మం సనాతన ధర్మం.కానీ ఐక్యత ప్రదర్శించడంలో మనం చాలా



వెనకబడి ఉన్నాం.ప్రతిసారి మన పౌరులపైన, సైనికులపైన దాడి చేసి ప్రాణ నష్టం చేసి, మనల్ని మానసికంగా, ఆర్థికంగా దెబ్బకొడుతున్న శత్రు దేశంపై మన దేశం త్రివిధ దళాలతో తీసుకొనే ఏ చర్యకైనా, ఏ నిర్ణయానికైనా మేము తోడు ఉంటామని చాటి చెబుతూ మరియు పెహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మాజీ సైనిక ఉద్యోగుల ఆధ్వర్యంలో విశ్వ హిందూ పరిషత్ మరియు సనాతన హిందూ సేవా సమితితో కలిసి ఈ రోజు సాయంత్రం వినాయక సర్కిల్ నుండి జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు ర్యాలీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగులు అంజన్ కుమార్, ఏవీఎస్ రెడ్డి విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దేవి రెడ్డిపల్లి రాజేష్ కార్యదర్శి సత్యనారాయణ కోశాధికారి మాదిగొండే మల్లికార్జున, సనాతన హిందూ సేవా సమితి అధ్యక్షులు ఎం నాగరాజు కార్యదర్శి ఎస్ నాగరాజు, సీనియర్ జర్నలిస్టు మద్దిలేటి ప్రభాకర్ , పట్టణ ప్రముఖులు ట్యాంకశాల హనుమంతు , గాజుల వెంకటేశులు , పసుపులేటి వెంకటేశులు, జయంతి సురేష్, సోమ నీలకంఠ, అమ్మన్న , అంబాజీరావు, కొత్తపల్లి సిద్ధప్ప , మాంత శ్రీనివాసులు , అర్జున్ సింగ్ , ఆటో యూనియన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఉపాధి లో అవినీతి జరిగితే సహించే ప్రసక్తే లేదు

**అనర్హులను గుర్తించి గోకుల షెడ్లు రద్దు చేయాలి: వైఎస్సార్ సీపీ**

**అర్హులందరికీ గోకులం షెడ్లు - పారదర్శకంగా ఉపాధి హామీ పథకం ను చేపట్టాలి...డైవర్షన్ పాలిటిక్స్ కాలం చెల్లు వైఎస్ఆర్సిపి మండల నాయకులు**

**చిన్న గొట్టిగల్ మే05 సూర్య న్యూస్** ఉపాధి హామీ పథకం లో అవినీతి జరిగితే సహించేది లేదని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు సింహాల మోహన డిమాండ్ చేశారు. సోమవారం చిన్నగొట్టిగల్లు మడల పరిషత్ అధ్యక్షులు సింహాల మోహన ఆధ్వర్యంలో ఎంపీడీవో గిడ్డయ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. అనర్హులకు గోకులం షెడ్లు ఇవ్వడం దారుణం అన్నారు. పశువులు కాపరులను వదలి పశువులు లేని వారికి గోకులం షెడ్లు మంజూరు చేయడం పెద్ద అవినీతి కాదా అని ప్రశ్నించారు. అంతేకాకుండామండలం లో ఉపాధి హామీ పథకంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ఒకే పోటో వారం పోడుగునా అప్ లోడ్ చేయడం అవినీతి కాదా అని నిలదీశారు.అంతేకాకుండా చిన్న గొట్టిగల్లు పంచాయతీలో ఒక ఫీల్డ్ అసిస్టెంట్ మేట్లను నియమించి ఫీల్డ్ అసిస్టెంట్ సంతకం లేకుండా మేట్ ఫీల్డ్ అసిస్టెంట్ సంతకాలతో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు తెలిపారు అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా



పనిచేసి అవినీతికి పాల్పడినట్టుగా ఉపాధి హామీ బహిరంగ సమావేశంలో అప్పటి పిడి శ్రీనివాస్ రెండున్నర లక్ష రికవరీ కట్టాలని ఆదేశించిన కట్టలేక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా నిలిపేశారు తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో మళ్లీ చిన్న పంచాయతీలో మేటుగా ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించుకుని ఆ తెలుగుదేశం పార్టీ నాయకుడికి వాటాలు పంపుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారన్నారు ఇప్పటికైనా స్థానిక అధికారులు స్పందించి అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ ను తొలగించాలని లేనిపక్షంలో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. అంతేకాకుండా పని చేస్తున్నడైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే మా నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని విమర్శించడం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వానికి కాలం చెల్లిందని ధ్వజమెత్తారు. నియోజకవర్గం లో అభివృద్ధి చేయడానికి చెవిరెడ్డి కుటుంబం నిరంతరం పరితపించి దన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ యూత్ అధ్యక్షుడు ముని రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు హరినాథ్, నాయకులు టిల్లుకుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, నరసింహారెడ్డి, మణి, ఉమాపతి, కొండారెడ్డి, ఖదీర్ అహ్మద్, దినేష్ రెడ్డి, రఘునాథ్, సుధాకర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### బనగానపల్లెలో నిరుపేదలకు

# ఇళ్ల పట్టాలు ఇస్తాం

**రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**





**నంద్యాల మే 05సూర్య న్యూస్:** బనగానపల్లె పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలు ప్రతి ఒక్కరికి 2 సెంట్ల ఇళ్ల పట్టాలు ఇస్తామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిరుపేదల ఇళ్ల పట్టాల అంశంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డోన్ ఆర్డీవో నరసింహులు నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, బనగానపల్లె మండల తాసిల్దారు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రోడ్డు భవనాలు, మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లి పట్టణంలో దాదాపు 3500 నుంచి 4 వేల మంది నిరుపేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి పేదలకు పట్టాలు ఇచ్చేందుకు వీలుగా ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారుల పరిశీలనలో భాగంగా బనగానపల్లె పట్టణం భానుముక్కల గ్రామంలో పరిధిలో ప్రభుత్వ భూమిని గుర్తించాలని మంత్రి ఆదేశించారు అయితే 3500 నుంచి 4 వేల మందికి 2 సెంట్లు చొప్పున ప్రభుత్వ స్థలం ఇవ్వడానికి దాదాపు 116 నుంచి 140 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం అవుతోందని అధికారులు తెలిపారు.అలాగే బనగానపల్లెలో ఆటోనగర్ ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బనగానపల్లెలో కార్పెంటర్లకు శాశ్వత నివాసాలు ఏర్పాటుకు కార్పెంటర్ కాలనీ ఏర్పాటుపై కూడ సాధ్యసాధ్యాలను పరిశీలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

### పోలీస్ చిల్డ్రెన్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును

# ప్రారంభించిన జిల్లా ఎస్పి

**పోలీసు సిబ్బంది పిల్లలకు సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపును ప్రారంభం**








**రాజమహేంద్రవరం (సిటీ) మే05సూర్య న్యూస్:** పోలీసు సిబ్బంది పిల్లలకు సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంపును జిల్లా పోలీసులు అందరూ సద్వినియోగం చేసుకొని తమ పిల్లల్లో నైపుణ్యత పెంపొందించాలన్నారు. ఈ సమ్మర్ కోచింగ్ స్పోర్ట్స్ క్యాంపు మే 5 వ తేది నుంచి మే 31వ తేది వరకు నిర్వహిస్తామని, ఉదయం 6 నుంచి 8 వరకు, సాయంత్రం 4 నుంచి7 గంటల వరకు షటిల్, టెన్నిస్, క్రికెట్, వాలీబాల్ మరియు యోగాలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ ఆటలలో శిక్షణ ఇచ్చేందుకు గాను ప్రతేకంగా పి.టి మరియు కోచ్ లను నియమించయటం జరిగింది అన్నారు. ప్రతీ రోజు క్యాంపు కు వచ్చే పిల్లలకు బలాన్ని ఇచ్చే రాగి జావ, కోడిగుడ్డు, అరటిపండు వంటి పౌష్టికాహారం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు అడిషనల్ ఎస్పి (ఏర్) ఎల్. చించి రెడ్డి , బి. రామకృష్ణ ఇన్స్పెక్టర్ ఏ. శ్రీనివాసరావు మరియు జోనల్ డి.ఎస్.పిలు సి.ఐలు, ఆర్ ఐలు, యస్.ఐలు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. రఘురాం , ఇతర అసోసియేషన్ సభ్యులు, ఇతర సిబ్బంది మరియు 200 మంది తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

### 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ ల స్థాపన...

# విజన్ ఉంటేనే అభివృద్ధి

**ఓర్వకల్లు గుట్టపాడు ఎంఎస్ఎంఈ ప్రారంభోత్సవంలో పరిశ్రమల మంత్రి టీజీ భరత్**

**కర్నూలు మే 05 సూర్య న్యూస్:** రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తామని పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.సోమవారం ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో







ఉన్న 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడం అనే గొప్ప ఆలోచన దేశంలో ఎవరికి రాలేదని కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి వచ్చిందని దాన్ని కార్యరూపంలో పెడుతున్నామని మంత్రి తెలిపారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విజన్ 2020 గురించి ముఖ్యమంత్రి మాట్లాడినప్పుడు అందరు అపహస్యం చేశారని, ఆ విజన్ ఇప్పుడు హైదరాబాద్ ను చాలా అభివృద్ధి చేసిందని కావున విజన్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఒకప్పుడు 60% మార్కులు వస్తేనే ఎక్కువ అనుకునేవాళ్లు ఇప్పుడు 99% మార్కులు వస్తున్నాయి కావున సరైన శిక్షణ, చదువు ఉంటేనే ఉద్యోగాలు వస్తాయన్నారు.కావున ఈ ప్రాంతంలోని యువత కు శిక్షణ కార్యక్రమాలు నేర్పించి స్థానికులకు ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఓర్వకల్లులో పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని దానికి ఖర్చు ఎక్కువగా ఉన్నప్పటికీ త్వరగా మంచి సంపాదన ఉంటుందని కావున పైలట్ కోర్సులు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పార్కుకు అవసరమైన దూపాడు- బేతంచెర్ల రైల్వే స్లైడింగ్ కి అనుమతులు వస్తున్నాయని తెలిపారు. అనంతపురం- కర్నూలు ఇండస్ట్రియల్ జోన్ చేస్తున్నామని తెలిపారు.ఈ ఇండస్ట్రియల్ హబ్ కోసం ఏర్పాటు చేస్తున్న నీటి సౌకర్యం పనులు 90% పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని పరిశ్రమల స్థాపన కు 9 లక్షల కోట్ల రూపాయలు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన మేరకు పరిశ్రమలు తీసుకుని వచ్చి 20 లక్షల ఉద్యోగాలు కచ్చితంగా కల్పిస్తామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రాకుండా ఉండిన టిసిఎస్ ,ఆర్సిలర్ మిట్టల్ కంపెనీలు,14 వేల కోట్ల విలువైన సెమీ కండక్టర్ ప్రాజెక్ట్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేష్ వల ఆంధ్రప్రదేశ్ కు ఇప్పుడు వస్తున్నాయని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన పరిశ్రమల ప్రోత్సాహంతో తెలంగాణలో పదివేల మహిళలతో ఇప్పుడు పనిచేస్తున్న ఆ కంపెనీ మన రాష్ట్రానికి కూడా వస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు... చిన్న తరహా పరిశ్రమల పార్కులు, స్టార్ట్ అప్ లు ఆ విధంగా ఎవరైతే ఎంఎస్ఎంఈ లుగా మారాలనుకుంటున్నారో వారందరికీ ఒక అవకాశం కల్పించేందుకు గాను 7 నియోజకవర్గాలలో భూమిని గుర్తించడం జరిగిందన్నారు.. ఈరోజు మొట్టమొదటిగా జిల్లాలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాలకు గాను పాణ్యం నియోజకవర్గంలోని ఓర్వకల్లు మండలంలోని గుట్టపాడు గ్రామంలో ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు... ఈ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్ 69 ప్లాట్స్ తో ప్రారంభించుకుంటున్నామన్నారు.. రానున్న 5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.. ఓర్వకల్లు మండలం చాలా అభివృద్ధి చెందుతున్న మండలమని కలెక్టర్ తెలిపారు... ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ లో పైలట్ శిక్షణ కేంద్రాలను తీసుకొని వచ్చేందుకు మంత్రి వర్యులు కృషి చేస్తున్నారన్నారు... అదే విధంగా 15 ఎకరాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి 2 వేల కోట్ల రూపాయల తో ఇండస్ట్రియల్ నోడ్ ను అభివృద్ధి చేస్తున్నారన్నారు.. స్వయం సహాయక సంఘాలు జ్యూట్ బ్యాగ్స్, మ్యాట్స్ లాంటి తదితర వస్తువులు ఫారిన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారన్నారు.. చిన్న స్థలం కేటాయించినట్లయితే ఇండస్ట్రియల్ షాప్ లాగా పెట్టుకుంటామని అక్కడున్న మహిళలు తనను కోరారన్నారు.. ఓర్వకల్లు స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులు దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు.. స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరూ చిన్న స్థాయిలో పొదుపు చేసి మొదలు పెట్టారన్నారు.. ఇప్పుడు మిమ్మల్ని అందరిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే అవకాశాన్ని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొచ్చారన్నారు.. ఒక ఐదు స్వయం సహాయక సంఘాల సభ్యులకు కూడా డిపిఆర్ ను సిద్ధం చేశామన్నారు.. మొట్టమొదటి పార్క్ కేటాయింపు కూడా స్వయం సహాయక సంఘాల సభ్యులకే కేటాయిస్తామన్నారు... స్వయం సహాయక సంఘాల సభ్యుల నుండి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు.. 2014 సంవత్సరంలో మన ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఓర్వకల్లు మండలాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఇండస్ట్రియల్ హబ్ గా చేశారన్నారు.. అదే విధంగా ఎయిర్పోర్ట్, డి ఆర్ డి ఓ, జయరాజ్ ఇస్పత్ స్టీల్ ప్లాంట్, సోలార్ పార్క్ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకుని రావడం జరిగిందన్నారు.అదే విధంగా మరల ఇప్పుడు మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 300 ఎకరాలలో డ్రోన్ హబ్ ను కూడా కేటాయించడం జరిగిందన్నారు.అంతే కాకుండా దేశంలో అతి తక్కువగా శాంక్షన్ అయ్యేటువంటి సెమీ కండక్టర్లను కూడా మన రాష్ట్రానికి కేటాయించడం అందులోనూ కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు మండలానికి కేటాయించడం గర్వించదగ్గ విషయం అన్నారు.ప్రతి ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు లక్ష్యమన్నారు.కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూల్ ఆర్ డి ఓ సందీప్ కుమార్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమల శాఖ జిఎం అరుణ కుమారి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 06 మే, 2025

# డబుల్ ఇంజన్ సర్కారులో శరవేగంగా అభివృద్ధి

**బలహీన వర్గాలు నివసించేచోట పనులు చేపడుతున్నాం**

**రివర్ ఫ్రంట్ తో గోదావరి గట్టున ప్రముఖుల విగ్రహాలకు మరింత శోభ**

**రూ.కోటి 32 లక్షలతో రోడ్డు పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,ఎమ్మెల్సీ సోము వీర్రాజు**

**రాజమహేంద్రవరం (సిటీ) మే05 సూర్య న్యూస్:** డబుల్ ఇంజన్ సర్కారులో శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), ఎమ్మెల్సీ



సోము వీర్రాజు చెప్పారు. 9వ వార్డు ఐఎంఎ హాలు వీధిలో, 10వ వార్డు గాదాలమ్మ నగర్ సాయిధనుష్ అపార్ట్మెంట్ వీధి, లోలుగు నగర్ పార్కు వీధిలో రూ. కోటి 32 లక్షల విలువ చేసే సీసీ రోడ్లు పనులకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి సిటీలో అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడుతున్నామని,రోడ్లు కాలువలు నిర్మిస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జెఎన్ రోడ్డు వంటి ప్రధాన మార్గాల్లోనే అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని బీసీలు నివసించే ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.- కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో తాము మార్పు చేసి చూపించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. తారకరామ నగర్లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు పర్యవేక్షించారని అన్నారు. గతానికి, ఇప్పటికీ జరిగిన తేడా ప్రజలు గమనించాలని కోరారు. ఇక్కడ ఒక రోడ్డు కోసం తొమ్మిదేళ్లుగా ప్రజలు అర్జీలు పెడుతున్నా వైసీపీ నాయకులు రోడ్డు వేయలేదని తాము ఇప్పుడు ఆ లోటు తీర్చుతున్నామని ఆయన చెప్పారు. అధికారుల నిర్లక్ష్యం, శాఖలమధ్య సమన్వయ లోపం కనిపిస్తోందని, అధికారులు పాత వాసనలు వదులుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హితవు పలికారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభిస్తున్నామని, అక్కడ ఉన్న ప్రముఖుల విగ్రహాలకు మరింత శోభ చేకూర్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజమండ్రిలో మరింతగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, యువ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రజలకు ఎక్కడ ఏ అవసరం ఉంటే ఆ పని చేస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలు గుర్తించడంతో పాటు మరలా సమస్య తలెత్తకుండా ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి పనులు చేసుకు వెళుతున్నారని, రోడ్లు కాలువలు నిర్మిస్తున్నారని ఆయన చెప్పారు. గాదాలమ్మ నగర్ లో కూడా పలు అభివృద్ధి పనులు చేపట్టారని, భవిష్యత్తులో ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కల్పిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సారస్వత వాహిని సాహితీ గోదావరి

**ప్రముఖ వక్త దుర్భ శ్రీరామ మూర్తి**

**రాజమహేంద్రవరం (సిటీ)మే 05సూర్య న్యూస్:** సాహిత్యం సర్వ కళలకు ఆధారమని అని ప్రముఖ వక్త, ఘంటసాల గాయకులు దుర్భ శ్రీరామ మూర్తి అన్నారు.





రాజమహేంద్రవరం ఎన్జీవోస్ హోమ్ లో జరిగిన సాహితీ గోదావరి ఉగాది కవితా సంచిక విభిన్న ను ఆవిష్కరించి అనంతరం ఆయన ప్రసంగించారు. సాహిత్యం కేవలం ఆనందం కోసం కాకుండా సమాజం కోసం అనే ఉద్దేశంతో రచయితలు చైతన్యవంతమైన రచనలు చేయాలని సాహితీ గోదావరి అధ్యక్షులు డా. ర్యాలి శ్రీనివాసు అన్నారు. ఇప్పటివరకు సాహితీ గోదావరి నాలుగు ఉగాది సంచికలు వెలువరించిందని తెలియజేశారు. కార్యక్రమం తాళ్లపూడి రెవెన్యూ ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం పుష్కరాలు రేవు దగ్గర ఉన్న ఎన్జీఓ హోం లో నిర్వహించారు. ఇదే సమావేశంలో ఓ కలం జ్ఞాపకం ఆవిష్కరణ సంచిక మధుర వచనం కవితా సంపుటి నీ అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 20 మంది కవులు కవిత గానం చేశారు కవులను సాహితీ గోదావరి అధ్యక్షులు డా.ర్యాలి శ్రీనివాసు ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమాన్ని ప్రముఖ కవి ఆరవి రాజా నిర్వహించారు. ఈ సమావేశంలో ఉగాది కవిత పోటీలో విజేత లేని వారికి నగదు బహుమతిని అందజేశారు చిత్తూరు జిల్లా నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు కరణం విమల ప్రథమ బహుమతి గెలుచుకున్నారు . హనుమకొండకు చెందిన రచయిత్రి డాక్టర్ మామిడాల శైలజ 516 రూపాయలు, అలాగే జగ్గంపేటకు చెందిన మడియ వల్లభరావు 316 నాగదు బహుమతిని ఈ సమావేశంలో అందుకున్నారు.ఈ సమావేశంలో కవులు ముష్టి కామేశ్వర రావు, వేమూరి రాధారాణి, గరగ రామకృష్ణ, గోపాల కృష్ణ, గాయత్రి, గీత లత, వినయ్ , డి టి హేమంత్ సింగ్, పెరమాంబ, జోడాల వి రావు, ఆర్ వి వి రాజా, డా. ర్యాలి శ్రీనివాసు తదితరులు కవితా గానం చేశారు.

# ముస్లింల పట్ల వైకాపాది మొసలి కన్నీరు

**వక్ఫ్ చట్ట సవరణపై డబుల్ గేమ్**

**హిందూ పదం బిజెపి పేటెంట్ కాదు:ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**

**వేంపల్లె మే 05సూర్య న్యూస్:** ముస్లిం మైనార్టీల పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది మొసలి కన్నీరు అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన



విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై వైకాపా డబుల్ గేమ్ పాలసీ అన్నారు. లోక్‌సభలో ఆ చట్టానికి వ్యతిరేకంగా ఓటు వేసిందని, కానీ రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటు వేసినట్లు ఆరోపించారు. అలాగే పౌరసత్వ సవరణ చట్టానికి కూడా బిజెపికి అనుకూలంగా వైకాపా ఓటు వేసిందని, ఒక స్థిరత్వం లేని పార్టీగా వైకాపా పై తులసిరెడ్డి మండిపడ్డారు. మోడీ, అమిత్ షా అంటే చెప్పలేనంత భయమని, టిడిపి, జనసేన, వైకాపాలు, వీరికి కీలు బొమ్మలన్నారు. అంతేకాకుండా హిందూ అనే పదం బిజెపికి పేటెంట్ కాదని, బిజెపి పుట్టక ముందే హిందూ అనే పదం వాడుకలో ఉందన్నారు. హైందవ సంస్కృతి దాదాపు ఐదు వేల సంవత్సరాల చరిత్ర ఉందని, బిజెపి పుట్టింది మాత్రం నిన్న గాక మొన్న అన్నారు. 1915లో హిందూ మహాసభ, 1925 ఆరెస్సెస్,1951 భారతీయ జనసంఘ్, 1964 విశ్వ హిందూ పరిషత్, 1980 లో బిజెపి పుట్టాయన్నారు. కానీ 1878 లోనే సుబ్రమణ్యం అయ్యర్ హిందూ దినపత్రికను ప్రారంభించారన్నారు. 1904 లో సారే జహాసే అచ్ఛా హిందుస్థాన్ హమారా అనే దేశభక్తి గీతాన్ని మహమ్మద్ ఇక్బాల్ అనే ముస్లిం వ్రాసినట్టు తెలిపారు. 1907లో జైహింద్ అనే పదాన్ని అబిద్ హసన్ అనే ఓ ముస్లిం వాడుకలో తెచ్చారని, దీనికి సుభాష్ చంద్రబోస్ మరింత ప్రాచుర్యం తెచ్చారన్నారు. 1948 లోనే ప్రాణాలు వదులుతూ హే రామ్ అని జాతిపిత మహాత్మా గాంధీ అన్నారన్నారు. దర్శనం కోసం అయోధ్య ఆలయ తలుపులు తెరిచింది రాజీవ్ గాంధీ నైతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అని తులసిరెడ్డి గుర్తు చేశారు. హిందూ, రామ్ అనే పదాలు బిజెపి పేటెంట్ కావని, బిజెపి ది నకిలీ జాతీయ వాదమని తులసిరెడ్డి అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి బిజెపికి సంబంధమే లేదని, 2002 వరకు నాగపూర్ లోని ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేయలేదన్నారు.

# అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం








**నంద్యాల మే 05సూర్య న్యూస్:** పట్టణంలోని కేసి కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ ఆఫీస్ భవనంలో అత్యాధునిక వసతులతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలో ఎంతో మంది ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు చికిత్స కోసం రావడం జరుగుతుందని. రక్తం దొరకక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా నేతృత్వంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేసి సమాజానికి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరమని మంత్రులు ఫరూక్, బీసీలు పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి చేరువలో ఉంటుందనే ఉద్దేశంతో సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చెంచులకు, మత్స్యకారులకు ఎన్నో సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్, డిజాస్టర్ పై శిక్షణా కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, డిఇఓ జనార్ధన్ రెడ్డి, హాస్పిటల్ సూపరిన్టెంట్ డాక్టర్ మల్లీశ్వరి, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్ల, సెట్కూర్ సిఇఓ డాక్టర్ వేణుగోపాల్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఖలందర్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, సెక్రటరీ వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావ్, జాయింట్ సెక్రటరీ మమతా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు ఉస్మాన్ బాషా, నాగ శేషయ్య, మద్దిలేటి, నాగరాజు, చైతన్య, యాకూబ్, సురేంద్ర, రెడ్ క్రాస్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల /బుక్కరాయసముద్రం మే 05సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బుక్కరాయసముద్రం గ్రామపంచాయతీలోని షిర్డీ సాయి కళ్యాణ మండపంలో




ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ గారు, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పాల్గొని,ప్రజల నుండి వివిధ సమస్యల పై 400 పైగా అర్జీలను స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్యలు మరియు రెవెన్యూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు పరిష్కరించామని రానున్న రోజుల్లో మిగిలిన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా పరిష్కారం చూపడమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రిసర్వేల వల్ల గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక కి వచ్చిన ప్రజలు అందించిన ఆర్జీలపై సంబంధిత అధికారులు వీలైనంత వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్ వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు

# అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మే05 సూర్య న్యూస్** పట్టణం కి చెందిన రజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో పొట్ల మర్రి కి చెందిన చెడిపోతుల వీరప్ప పుట్టినరోజు సందర్భంగా



ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో తాతయ్య మాట్లాడుతూ రోజున మా మిత్రులు వీరప్ప చెందిన ర పుట్టినరోజు సందర్భంగా అభాగ్య లకు అన్నదానంచేయడం గొప్ప దానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్,మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు.ట్రస్ట్ సభ్యులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలనుకున్న వాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, చెడిపోతుల వీరప్ప, తాతయ్య, కన్నా వెంకటేష్,నాగ రాజు, జయ ప్రకాష్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో


# సమస్యలు పరిష్కరించాలి

**బుక్కరాయసముద్రం మే 05సూర్య న్యూస్:** మండల కేంద్రంలో శిరిడి సాయి కళ్యాణమండపంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి



మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ పలు సమస్యలపై సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణ శ్రీ మరియు జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సింగనమల మండలం gummepalli గ్రామపంచాయతీలో గుమ్మేపల్లి గ్రామము నుండి ఏ కుల నాగేపల్లి లింకు రోడ్డు లేనందున 3 కిలోమీటర్లు రోడ్డు ఏర్పాటు చేయాలని కల్లుమడి నుండి గుమ్మేపల్లి మీదుగా పాపినే పాళ్యం క్రాస్ వరకు బీటి రోడ్డు దెబ్బతినది దెబ్బతిన్న రోడ్డును మరమ్మతులు చేయాలని.అలాగే ఏ కుల నాగేపల్లి నుండి ఇల్లూరు గ్రామం వరకు గత ప్రభుత్వం కంకర వేసి అర్థాంతరంగా ఆగిపోయినది నిలిచిపోయిన రోడ్డును మళ్లీ పునరుద్ధరించి బీటీ రోడ్డు వేయాలని గుమ్మేపల్లి గ్రామపంచాయతీకి ఓవర్ హెడ్ ట్యాంకు ఏర్పాటు చేయాలని అలాగే కమ్యూనిటీ భవనం మంజూరు చేయాలని గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరైన అంగన్వాడి భవనాలు అర్థాంతరంగా నిలిచిపోవడం జరిగింది కావున మన ప్రభుత్వంలో వాటికీ నిధులు మంజూరు చేసి వాటిని పూర్తి చేయాలని. భవనాల అర్థాంతరంగా నిలిచిపోవడంతో అక్కడున్న అంగన్వాడి పిల్లలు ప్రైవేట్ ఇళ్లలో అంగన్వాడి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు కావున ఈ సమస్యలపై స్పందించి గ్రామపంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని శాసనసభ్యురాలు బండారు శ్రావణ శ్రీ కి మరియు జాయింట్ కలెక్టర్ శివ, నారాయణ, శర్మ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# ఘనంగా కారల్ మార్క్స్ జయంతి వేడుకలు



**దేవనకొండ మే 05సూర్య న్యూస్:** మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, ప్రపంచ మేధావి, తత్వవేత్త అయిన కారల్ మార్క్స్ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు, మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల సీనియర్ నాయకులు వై. కందప్ప లు తెలిపారు. సోమవారం కారల్ మార్క్స్ 207 వ జయంతి సందర్భంగా దేవనకొండ నందు గల సిపిఐ కార్యాలయంలో ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ చరిత్రను మార్చిన మహా మేధావి, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, తత్వవేత్త అయిన లికారల్ మార్క్స్ ప్రపంచ గతిని మార్చిన మహోన్న వ్యక్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శేఖర్,కృష్ణ, వీరాంజనేయులు, నాగేంద్ర, కోదండ, సుబ్బయ్య, రామాంజనేయులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు భాస్కర్, రామంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ లో ప్రయాణికుల కోసం మంచి నీటి కూలర్

**కాకినాడ బ్యూరో మే 05సూర్య న్యూస్** ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం చల్లని త్రాగునీరు అందించేందుకు ఒక లక్ష పది వేల రూపాయల విలువైన కూలర్ ను అడిగిన వెంటనే



అందించిన రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని కాకినాడ ఆర్టీసీ మేనేజర్ మనోహర్ పేర్కొన్నారు. కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్సో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ 1978 ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కి చెందిన గుముడిలి కుటుంబ సభ్యుల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ బాదం బాలకృష్ణ అధ్యక్షత వహించగా ట్రస్ట్ సెక్రటరీ నేమాని కళ్యాణి, ప్రసాద్ దంపతులు రిబ్బన్ కత్తిరించి వాటర్ కూలర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు కాకినాడ పరిసర ప్రాంతాలలో సుమారు 2.5 కోట్ల రూపాయలతో సామాజిక సేవాకార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రెజరర్ జగన్నాధరావు, శీమకుర్తి పాపారావు, అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ, స్టేషన్ మేనేజర్ వి ధర్మరావు, ఎస్ స్వామి, విఆర్ఓ సిహెచ్ వెంక ట్రాజు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేత

**జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి**







**తూర్పుగోదావరి /సీతానగరం మే 05సూర్య న్యూస్:** సీతానగరం మండలంలో ఈరోజు సీఎంఆర్ఎఫ్ చెక్కులను వంగలపూడి గ్రామానికి చెందిన తురుమళ్ల పోసియ్య రూ. 45,000/-,సింగవరం గ్రామానికి చెందిన ఐనం జగదీష్ రూ. 20,350/- ,సీతానగరం గ్రామానికి చెందిన గొర్రెపూడి దేవేంద్ర వీర వెంకట సత్యనారాయణ (చైల్డ్) తల్లితండ్రులకు రూ. 18,128/-,చిన్నకొండెపూడి గ్రామానికి చెందిన గాలిదేవర గోపాలకృష్ణ రూ. 32,114/-, ముగ్గళ్ళ గ్రామానికి చెందిన కూచిపూడి ఆనంద్ కుమార్ రూ. 49,578/- ముగ్గళ్ళ గ్రామానికి చెందిన కోణాల నాగజ్యోతి రూ. 35,886/-,వెదుళ్ళపల్లి గ్రామానికి చెందిన తన్నీరు సురేష్ గారికి రూ. 43,727/- కూనవరం గ్రామానికి చెందిన నీలం వీర రాఘవ రూ. 20,000/-,కూనవరం గ్రామానికి చెందిన పిండి నాగమణిరూ. 25,541/-,కూనవరం గ్రామానికి చెందిన ఉమ్మిడిశెట్టి సూర్య కుమారి రూ. 23,920/- ,మిర్తిపాడు గ్రామానికి చెందిన నున్న సుబ్బారావు రూ. 27,348/-లను సీఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కులను అందుకున్న బాధిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.